**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 సంచిక : 245 గురువారం 14- 05 - 2026 పేజిలు : 4 వెల. 2/-



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




# రైతులకు భరోసా

**ఢిల్లీ, మే 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేంద్రమంత్రులతో ప్రధాని చర్చించారు. ఈ భేటీలో పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా సంక్షోభం, పెరుగుతున్న గ్లోబల్ ఆయిల్ రేట్స్, ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ క్లాసెస్, బంగారం కొనుగోళ్ల వాయిదాపై చర్చించినట్లు సమాచారం. అలాగే, ఖరీఫ్ సీజన్ మద్దతు ధరల నుంచి కోల్ గ్యాసిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయ ఆధునికీకరణ వరకు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ఖరీఫ్ మద్దతు ధరలకు రూ.2.60 లక్షల కోట్లు..**

దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరల (మీస్రా) అమలుకు కేంద్ర కేబినెట్ రూ.2,60,000 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా లభించనుంది.

**పెంచిన ధరలివే..**

ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆయా పంటలకు క్వింటాకు పెంచిన రేట్లు ఇలా ఉన్నాయి.

# హిందూమతం ఓ జీవన విధానం.



**ఢిల్లీ, మే 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** హిందూ మతం ఒక జీవన విధానమని, ఒక వ్యక్తి తన విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఆలయానికి వెళ్లడం, ఆచారాలను పాటించడం తప్పనిసరేం కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో మహిళల ప్రవేశాలకు సంబంధించి దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్య లు చేసింది. ఆలయా

2లో





## నీట్ యూజీ పేపర్ లీకేజీ కేసులో దేశ వ్యాప్తంగా

# సీబీఐ సోదాలు...

**ఢిల్లీ, మే 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ–2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు.

**దేశవ్యాప్తంగా సీబీఐ సోదాలు..**

నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హర్యానా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలులు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు.

**ఇప్పటి వరకు ఐదుగురు అరెస్టు..**

సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు కీలక నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు.

**రాజస్థాన్‌లో కీలక వ్యక్తుల అదుపులోకి..**


రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గడ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల


2లో

## పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదేమో:

# ఆర్బీఐ గవర్నర్

**మే 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమా సియాలో ఉద్రిక్త పరిస్థితులు ఇలాగే కొనసాగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. స్విట్జర్లాండ్‌లోని స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు ఎక్కువకాలం ఇదే స్థాయిలో కొనసాగితే ప్రభుత్వం ఆ భారాన్ని ప్రజలపై మోపక తప్పదని ఆర్బీఐ గవర్నర్ అన్నారు. ప్రస్తుతం చమురు కంపెనీలు భారీ నష్టాలను ఎదుర్కొంటు న్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని చెప్పారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకమని అన్నారు ఇంధన ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం కూడా పెరిగే ప్రమాదం ఉందని దీంతో వడ్డీ రేట్లు, వినియోగదారుల ఖర్చులు, రవాణా వ్యయం వంటి అంశాలపై ప్రభావం పడొచ్చని ఆర్బీఐ గవర్నర్ పేర్కొన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వం విదేశీ మారక నిల్వలను కాపాడేం దుకు ఇప్పటికే పలు చర్యలు ప్రారంభించింది. బంగారం, వెండి దిగుమతి సుంకాలను 15 శాతానికి పెంచడం, ఇంధన వినియోగాన్ని తగ్గించాలంటూ ప్రజలకు పిలుపునివ్వడం వంటి చర్యలు తీసుకుంది.





## కొత్త గోల్డ్ మానిటైజేషన్

# పాలసీ..

**ఢిల్లీ, మే 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. త్వరలో కొత్త ‘గోల్డ్ మానిటైజేషన్ పాలసీ’ తీసుకురానున్నట్లు సమాచారం. ఈ పథకం ద్వారా ప్రజల ఇళ్లలో నిల్వగా ఉన్న బంగారాన్ని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్రం ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 10 గ్రాముల బంగారం ఉన్నా బ్యాంకులో డిపాజిట్ చేసే అవకాశం కల్పించా లనే ప్రతిపాదనలు సిద్ధమ వుతున్నాయి.

2లో

# సీఎం అధ్యక్షతన కేబినెట్ భేటీ.. చర్చించే అంశాలు ఇవే..



**అమరావతి, మే 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది. ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు, చర్యలపై సీఎం, మంత్రులు ప్రత్యేకంగా చర్చించనున్నారు. అనంతరం దీనిపై అధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది.ఏపీలోని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంశంపైనా మంత్రిమండలిలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన

2లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# దేశవ్యాప్తంగా సీబీఐ సోదాలు..

జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది.

మహారాష్ట్రలో మహిళల అదుపులోకి..

రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాల స్వాధీనం..

సోదాల సమయంలో అధికారులు భారీ సంఖ్యలో ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్‌డిస్క్‌లు ఉన్నాయి. ఈ పరికరాల్లో ప్రశ్నాపత్రాల ఫొటోలు, వాట్సాప్ చాట్స్, ఆర్థిక లావాదేవీల వివరాలు ఉన్నాయేమోనని ఫోరెన్సిక్ నిపుణులు పరిశీలిస్తున్నారు. డిజిటల్ ఫోరెన్సిక్ విశ్లేషణ ద్వారా పేపర్ లీక్‌కు సంబంధించిన పూర్తి నెట్‌వర్క్ బయటపడే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

అనుమానితులపై ముమ్మరంగా విచారణ..

సీబీఐ అదుపులో ఉన్న అనుమానితులను ప్రత్యేక బృందాలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నాయి. పరీక్షకు ముందు ప్రశ్నాపత్రం ఎలా లీక్ అయింది?, ఎవరి ద్వారా విద్యార్థులకు చేరింది?, ఎంత మొత్తంలో డబ్బులు తీసుకున్నారు? వంటి అంశాలపై అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో కోచింగ్ సెంటర్లు, పరీక్షా కేంద్రాల సిబ్బంది, మధ్యవర్తులు, సాంకేతిక నిపుణులు కూడా ఉన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసు దర్యాప్తు సమగ్రంగా సాగుతున్న నేపథ్యంలో మరికొందరి అరెస్టులు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

విద్యార్థుల్లో ఆందోళన..

నీట్ యూజీ–2026 పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలక పరీక్ష. అలాంటి పరీక్షలో పేపర్ లీక్ ఘటన బయటపడటంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, పరీక్ష నిర్వహణ సంస్థలు ఈ అంశంపై త్వరలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

సీబీఐ దర్యాప్తులో కీలక మలుపు

ప్రస్తుతం జరుగుతున్న అరెస్టులు మరియు సోదాలు ఈ కేసులో కీలక మలుపుగా భావిస్తున్నారు. సీబీఐ అధికారులు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అనుమానితులపై నిఘా పెంచారు. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బుల లావాదేవీలు జరిగాయని, సాంకేతికంగా పథకం ప్రకారం పేపర్ లీక్ నిర్వహించారని భావిస్తున్నారు. పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా ఉండేందుకు ఈ కేసును వేగంగా పూర్తి చేసి నిందితులను కఠినంగా శిక్షించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రయత్నిస్తోంది.

పారదర్శక దర్యాప్తు..

నీట్ యూజీ–2026 పేపర్ లీక్ కేసు దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థపై పెద్ద చర్చకు దారితీసింది. సీబీఐ దర్యాప్తు వేగం పెంచడంతో మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఐదుగురు అరెస్టు కావడం, పలు రాష్ట్రాల్లో సోదాలు కొనసాగడం, డిజిటల్ ఆధారాల స్వాధీనం వంటి పరిణామాలు కేసు తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ కేసులో పారదర్శక దర్యాప్తు జరగాలని ప్రజలు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో సీబీఐ దర్యాప్తు మరిన్ని కీలక విషయాలను వెలుగులోకి తీసుకురానుందని అంచనా వేస్తున్నారు.

## బాపట్ల పట్టణ మరియు గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 'పోషణ్ కిట్ల' పంపిణీ : ఎంపీ చొరవపై లబ్ధిదారుల ధన్యవాదములు




**ది 13 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో ప్రతినిధి రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల మండలం పరిధిలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో 'పోషణ్ కిట్ల' పంపిణీ విషయం లో ఎంపీ చొరవపై లబ్ధిదారుల ధన్యవాదములు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా... బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గవ్యాప్తంగా సాగుతున్న పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం బాపట్ల మండలం పరిధిలోని పిహెచ్ సి మరియు యుపిహెచ్ సి లో జరిగింది. పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఈ ఉచిత పోషకాహార కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన గౌరవ బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ చొరవ అభినందనీయం అని, వివేకానంద కాలనీ యుపిహెచ్ సి పరిధిలోని గర్భిణీలు, బాలింతలు ఈ కిట్లను అందుకుని, తమ ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని ఎంపీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన వికసిత్ భారత్ 2047, ఆయుష్మాన్ భారత్, మరియు పోషణ్ అభియాన్ ఆశయాలకు అనుగుణంగా... గెయిల్ (ఇండియా) లిమిటెడ్ సిఎస్ఆర్ మద్దతుతో, అవంత్ ఫౌండేషన్ మరియు కృష్ణప్రసాద్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

# హిందూమతం ఓ జీవన విధానం.

లకు వెళ్లక పోయినా, ఇంట్లో దీపం వెలిగించు కుంటే అంది హిందూమతంపై విశ్వాసాన్ని సూచిస్తుందని పేర్కొంది (సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్‌పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసింది హిందూమతం అనేది ఒక జీవన విధానమని, తన విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఆలయాలకు వెళ్లాలనే నిబంధనం లేదని పేర్కొన్నారు. ప్రతి మత ఆచారాన్ని, మత సంబంధ విషయాలను న్యాయస్థానం ముందు ప్రశ్నించడం ప్రారంభిస్తే.. వందలాది పిటిషన్లు వస్తాయని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది.

# సీఎం అధ్యక్షతన కేబినెట్ భేటీ.. చర్చించే అంశాలు ఇవే..

పలు అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు. మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 2,01,023 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. విశాఖలో రూ. 1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. సత్యసాయి జిల్లాలో రూ. 51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం ఇవ్వనుంది. కడపలో రూ. 12 వేల కోట్లతో అదానీ గ్రూప్ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయనుంది.

తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహన తయారీ పరిశ్రమకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. పలు కీలక సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.

# కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ..

భారతీయుల వద్ద సుమారు 30,000 టన్నుల బంగారం నిల్వగా ఉందని అంచనా. అయితే ఈ బంగారం ఎక్కువగా ఇళ్లలోనే ఉండిపోవడంతో దేశానికి పెద్దగా ఉపయోగం లేదు. దీంతో ఏటా భారీ స్థాయిలో బంగారం దిగుమతులు చేసుకోవాల్సి వస్తోంది. ఈ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. రూపాయి విలువ కూడా ప్రభావితమవుతోంది. కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ ద్వారా ప్రజలు తమ బంగారాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే దానిపై వడ్డీ పొందే అవకాశం ఉంటుంది. అదనంగా పన్ను మినహాయింపులు కూడా ఇవ్వాలని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనివల్ల సామాన్యులు ఇంట్లో ఖాళీగా ఉన్న బంగారంతో ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

రూపాయి విలువ బలోపేతం..

ఇక డిపాజిట్ చేసిన బంగారాన్ని జ్యూవెలర్లకు అందించే విధానం కూడా ఉండొచ్చని సమాచారం. దీంతో దేశీయ ఆభరణాల తయారీ రంగానికి ప్రయోజనకరమవుతుంది. ఆర్థిక నిపుణుల ప్రకారం కనీసం 2,000 టన్నుల బంగారం బ్యాంకింగ్ వ్యవస్థలోకి వస్తే మూడేళ్ల వరకు బంగారం దిగుమతుల అవసరం గణనీయంగా తగ్గవచ్చు. బంగారం దిగుమతులు తగ్గితే రూపాయి విలువ బలోపేతం కావడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీంతో కేంద్రం తీసుకురానున్న కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## నగణన వేగవంతం చేయాలి. పల్నాడు ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహా.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)–** జనాభా లెక్కింపు కార్యక్రమం ఈ నెల 20 నాటికి పూర్తి చెయ్యాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజనా సింహ తెలిపారు.బుధవారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి జనగణన పై సమీక్షించారు. జనగణనలో వెనకబడి ఉన్నా మండలాల అధికారులు వేగం పెంచాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని అన్నారు.ఎన్యూమరేటర్లకు తమకు రోజూవారీ నిర్దేశించిన మేర లక్ష్యాలను తప్పనిసరిగా సాధించి గణన కార్యాక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో డి.ఆర్.ఓ, తహాసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించాలి

**మే 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు అవకా శం వుంటుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొ న్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమంపై బుధవారం పట్టణంలో ని ఏడో వార్డులో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. డీఈవో ప్రసాదబాబు, పీడీ శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ బడులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు. కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 9, 10, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఎస్ఆర్సీ ఫౌండేషన ఆధ్వర్యంలో వచ్చే మూడు నెలల్లోగా ఉచితంగా సైకిళ్లు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.పట్టణంలోని ప్ర జావేదిక వద్ద బుధవారం సెర్ప్ పీడీ శైలజ ఆధ్వర్యంలో గ్రా మైక్య సంఘాల యానిమేటర్లకు, సభ్యులకు ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు చేతుల మీదుగా స్మార్ట్‌ఫోన్లను అందజే శారు. అంతకుముందు సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహి ళలతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని మహిళా సంఘా సభ్యులు 209 మందికి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయ కులు, కార్యకర్తలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు చేసిన జిల్లా కలెక్టర్



**ది 13 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో ప్రతినిధి రెడ్డి వర ప్రసాద్)** గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 2026, 2027 రెండు సంవత్సరాల కు అక్రిడేషన్లను మంజూరుకు సంబంధించి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ (డి.ఎం.ఎ.సి) మూడవ సమావేశం జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రభుత్వ ఉత్తర్వులలోని నిబంధనల మేరకు అర్హతలు కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని నిర్ణయించినట్టు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సమర్పించిన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీలో నిర్ణయం తీసుకున్న మీడియా సంస్థలకు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి అక్రిడేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ మరియు డిఐపిఆర్ఓ పి.వెంకట్రమణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 'మానవత' స్వచ్ఛంధ సేవ సంస్థ కు నక్కల మధుసూదన్ యాదవ్ సహకారం అభినందనీయం




**ది 13 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో ప్రతినిధి రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల పట్టణంలోని మల్లికార్జున బృందావనం హిందూ శ్మశానవాటిక అభివృద్ధి మరియు సుందరీకరణ పనుల్లో భాగస్వాములవుతూ, స్థానిక దాత నక్కల మధుసూదన్ యాదవ్ "మానవత" స్వచ్ఛంద సేవా సంస్థకు రెండు కూల్ వాటర్ క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్మశానవాటికను అభివృద్ధి చేయాలనే సంస్థ సంకల్పం శ్లాఘనీయమని, ముఖ్యంగా ఈ ప్రక్రియలో సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. సమాజ హితం కోరి చేపట్టిన ఈ కార్యక్రమానికి తన వంతు చిన్న సాయంగా వీటిని అందజేసినట్లు తెలిపారు. అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దాతల సహకారంతోనే సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకెళ్తోందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ బి. శరత్ బోస్, వైస్ చైర్మన్ వంకాయలపాటి హరిబాబు, అధ్యక్షులు డాక్టర్ పంగులూరి హరిప్రసాద్, ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్, ప్రముఖ న్యాయవాది తోట రామాంజనేయులు, కరణం రవీంద్రబాబు, కోలా సుబ్బారావు, వి. జోష్ణ, కర్పూరపు మంజులత, సాంబయ్య, షకీరా తదితరులు పాల్గొన్నారు.

# ఆతిథ్య రంగానికి పారిశ్రామిక హోదాకు కృషి



**మే 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రపంచ పర్యాటకానికి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలపడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. బాపట్ల జిల్లా సూర్యలంక తీరంలో స్వదేశీ దర్శన్ కింద జరుగుతున్న అభివృద్ధి పనులను మరో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. తీరంలో అడ్వెంచర్ టూరిజంను ప్రమోట్ చేసే కార్యక్రమంలో భాగంగా జెట్‌స్కీ రైడ్స్, బైక్‌రైడ్స్‌తో పాటు వాటర్ జార్బింగ్ వంటి వాటిని మంత్రులు ప్రారంభించారు. సూర్యలంక బీచ్ బ్రాండ్ లోగోను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ.. సూర్యలంక తీరం అభివృద్ధికి కేంద్రం రూ. 98 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే చీరాల వంటి ప్రాంతాల్లో సినిమా షూటింగ్స్ జరుగుతున్నాయని, సూర్యలంకలో కూడా జరుగుతాయని అన్నారు. షూటింగ్ జరిగిన ప్రాంతం పేరును సబ్‌టైటిల్స్‌లో వేస్తే టూరిజానికి ప్రచారం లభిస్తుందన్నారు. గోవాను మరిపించేలా సూర్యలంకను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అనగాని సత్యప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు.

సమన్వయం ఏదంటూ మంత్రుల ఆగ్రహం

స్వదేశీ దర్శన్ కింద సూర్యలంక తీరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఏపీటీడీసీ అధికారులతో మంత్రులు దుర్గేశ్, అనగాని సమీక్ష జరిపారు. పనుల పురోగతి విషయంలో నిర్దిష్ట గడువు పెట్టుకుని పనిచేస్తున్నట్లు కనబడడం లేదని, ఆయా విభాగాల మధ్య సమన్వయం కనబడడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వివిధ శాఖల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్



ది 13 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో ప్రతినిధి రెడ్డి వర ప్రసాద్) జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారీగా పనుల పురోగతిని పరిశీలించి పలు సూచనలు చేశారు. సామాజిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో కొనసాగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే పూర్తైన పనులను వెంటనే వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, మిగిలిన ఎస్‌డబ్ల్యూ హాస్టల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రేపల్లె ఎస్‌డబ్ల్యూ కళాశాల బాలుర హాస్టల్ నిర్మాణ పనులను ప్రాధాన్యంగా పూర్తి చేయాలని తెలిపారు. ఎస్‌డబ్ల్యూ బాలికల హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. బాపట్ల, పర్చూరు హాస్టళ్లలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తురుమెళ్లలోని పీఎం అజయ్ ఎస్‌డబ్ల్యూ బాలికల హాస్టల్ పనులను కూడా నిర్దేశిత ప్రమాణాలతో పూర్తి చేయాలని పేర్కొన్నారు. మత్స్యశాఖ పరిధిలో గొంది సముద్రం, అడవిపల్లెపాలెం ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో రోడ్డు భద్రత చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే జిల్లాలో కొనసాగుతున్న రైల్వే సంబంధిత అభివృద్ధి పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఫిషరీస్ శాఖ డీడీ గాలిదేవుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు, సోషల్ వెల్ఫేర్ డీఈ రామ్మోహన్, కలెక్టర్ కార్యాలయం ఏవో మల్లికార్జున, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, ఆర్ అండ్ బి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లు విలువైన భూములు కబ్జాకు గురవుతున్న పట్టించుకోని అధికారులు... ఏపీ చర్మకారుల సేవా సంఘం.



క్రోసూరు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయ భూములు. పాఠశాలల భూములు. ప్రభుత్వ భూములు ఎక్కడ ఖాళీగా కనిపిస్తే అక్కడ కూటమి నాయకులు ఆక్రమిస్తున్నారని ఏపీ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి దాసు. చిలకా భాస్కరరావు తెలియజేసినారు. రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు పిలుపుమేరకు బుధవారం పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరపతి రూరల్ మండలం చైతన్య పూరి పంచాయతీలో సర్వేనెంబర్ 72/2 ఏ లో ఒక ఎకరా 11 సెంట్లు లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు సంబంధించిన 70 కోట్లు విలువచేసే భూమి కబ్జాదారులు కబ్జా చేస్తుంటే లిడ్ క్యాప్ అధికారులు ఎండి సెక్రటరీ ఏం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కి సంబంధించిన భూములు కబ్జాకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని గార్లపాటి దాసు. చిలకా భాస్కర రావు డిమాండ్ చేసినారు. అధికారులు స్వాధీనం చేసుకొని పక్షంలో ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిలక యేసు. చిలకా పేరయ్య. బండారు ఎరుకలయ్య పాల్గొన్నారు.

# వేటపాలెంలో ఘనంగా ముగిసిన ఎన్‌సీసీ క్యాంపు ఎ టి సి-4






వేటపాలెం, మే 13 (క్రైమ్ కౌంటర్): స్థానిక బీబీహెచ్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహించిన యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ 4 ఎన్‌సీసీ శిబిరం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఎన్‌సీసీ కేడెట్లు ప్రదర్శించిన సంప్రదాయ, సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్నల్ గోపాల్ త్రిపాఠి, లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.ఎస్. పరమార్, రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ బి. అంకయ్య, ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి పాల్గొన్నారు. అలాగే బీబీహెచ్ విద్యాసంస్థల కమిటీ సభ్యులు, ఎన్‌సీసీ అధికారులు, ఆర్మీ అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన ఎన్‌సీసీ కేడెట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం క్యాంపు కమాండెంట్, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపాల్ త్రిపాఠి ముగింపు సందేశాన్ని అందించారు. ఎన్‌సీసీలో చేరిన యువతలో దేశభక్తి, అంకితభావం, సేవాతత్పరత పెంపొందుతాయని, శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొన్నారు. క్యాంపులో నేర్చుకున్న శిక్షణను జీవితాంతం కొనసాగించాలని కేడెట్లకు సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.ఎస్. పరమార్ కూడా మాట్లాడారు. ఈ శిబిరంలో సుబేదార్ మేజర్ నజీర్ అహ్మద్, క్యాంప్ అడ్జుటెంట్ మేజర్ బి.ఎస్.ఆర్.కే. రాజు బోయిన, బిహెచ్ఎం రమేష్, వై. రామకృష్ణ, చే. సుబ్బారావు, టి. వెంకటేశ్వర్లు, ఆర్. శేషగిరి, ఎం. భూపతి, ఎస్.కె. ఫాతిమా, దివ్య, కిషన్ కుమార్ యాదవ్, రమేష్ యాదవ్, సుబేదార్ బలవీర్ సింగ్, సుబేదార్ సుభాష్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్టువారిపాలెంలో శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ప్రతిష్టా మహోత్సవం



చీరాల మే 13 (క్రైమ్ కౌంటర్) : చీరాల మండలం పిట్టువారిపాలెం గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యే రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భక్తి భావనతో పాటు ఐక్యత పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత్రికేయ కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



(బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్) (నాయక్) మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు పఠాన్ మోయిన్ ఖాన్ కుటుంబాన్ని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు బుధవారం పరామర్శించారు.ఇటీవల మోయిన్ ఖాన్ మామయ్య ఖాశీం సాహెబ్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగడ సానుభూతి తెలిపారు.ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ ఖాశిం సాహెబ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు అభిమానులు మాజీ ఎమ్మెల్యేతో కలిసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చన్నపరెడ్డి పద్మ వెంకటేశ్వర రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అన్నపురెడ్డి నర్సిరెడ్డి ఎంపీటీసీ అహ్మద్ పాషా కో ఆప్షన్ సభ్యులు కావూరి దరియా,సిరిపురం మేస్త్రి బెల్లంకొండ మహమ్మద్ షరీఫ్ సిరిపురం నాగుల్ మీరా,చింతలపాటి నాగుల్ మీరా,పాకలపాటి మౌలాలి కారుమూరి భద్రయ్య వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి: గిరిజన సమాఖ్య డిమాండ్.



క్రైమ్ కౌంటర్ :చిలకలూరిపేట ప్రతినిధి – దేశవ్యాప్తంగా సుమారుగా 22 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్న తరుణంలో ప్రశ్నాపత్రాల లీకేజీ అత్యంత ఆందోళనకరమని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో అయన మాట్లాడుతు లక్షలాదిమంది విద్యార్థులు ఎంతో కష్టపడి,భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని నీట్ పరీక్ష రాయడానికి సిద్ధమవుతున్న కీలక పరీక్షలో అవకతవకలు చోటుచేసుకోవడం విద్యార్థుల,తల్లి దండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసిందని తెలిపారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాశీ వైఫల్యాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని,కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను నిర్వహించడంలో వైఫల్యం చెందిందన్నారు.దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఏడేళ్ల బాలుడు మృతి: పెదవడుగూరు, మండలంలో విషాదం,??



పామిడి/పెదవడుగూరు:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్బంధువుల ఇంటి శుభకార్యానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదం ఒక కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. రోడ్డు దాటుతుండగా కారు వేగంగా వచ్చి ఢీకొనడంతో ఏడేళ్ల బాలుడు మృతి చెందిన విషాద ఘటన బుధవారం చోటుచేసుకుంది.

ఘటన వివరాలు:

అనంతపురం జిల్లా పామిడి మండలం చైతన్య కాలనీకి చెందిన కొత్తపల్లి ఓబన్న తన భార్య, కుమార్తె అనూష, కుమారుడు అభిలాష్ (7) మరియు బంధువు సువర్ణతో కలిసి బుధవారం ఉదయం ఆటోలో క్రిష్టిపాడు గ్రామంలోని బంధువుల ఇంటికి శ్రీమంతం వేడుక కోసం బయలుదేరారు.ఉదయం పదిన్నర గంటల సమయంలో క్రిష్టిపాడు బస్సు స్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ఆటో దిగి, అందరూ కలిసి రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. రాయలచెరువు వైపు నుండి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ఒక కారు.. రోడ్డు దాటుతున్న ఓబన్న కుమారుడు అభిలాష్ (రెండవ తరగతి విద్యార్థి) ను బలంగా ఢీకొట్టింది.చికిత్స పొందుతూ మృతి:ప్రమాదం జరిగిన వెంటనే తలకు, శరీరానికి తీవ్ర గాయాలైన బాలుడిని అదే కారులో గుత్తిలోని మాతృశ్రీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలులోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు కోలుకోలేక ప్రాణాలు విడిచాడు.

పోలీసుల దర్యాప్తు:బాలుడి తండ్రి కొత్తపల్లి ఓబన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద వడుగురు పోలీసులు కేసు నమోదు చేశారు. కారు డ్రైవర్ అజాగ్రత్తే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించి, పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. కళ్లముందే చిన్నారి ప్రాణాలు పోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది

# సినిమా



## కుండబద్దలు కొట్టిన తనికెళ్ల భరణి..

టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా.. రచయితగా కూడా మంచి మార్కులు తెచ్చుకున్నారు తనికెళ్ల భరణి. తన సినీ ప్రయాణంలో ఎదురైనా ఆసక్తికర మలుపులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారాయన. ఆయన మాటలు వింటుంటే సినిమా రంగం ఎంత చిత్రవిచిత్రంగా ఉంటుందో మనకు అర్థమవుతుంది. ముఖ్యంగా 'చిత్రం' సినిమా విషయంలో ఆయన తీసుకున్న ఒక సాహసోపేతమైన నిర్ణయం గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఆ సినిమా కోసం ఆయన కేవలం ఒక్క రూపాయి మాత్రమే రెమ్యునరేషన్‌గా తీసుకున్నారట!దర్శకుడు తేజ తన మొదటి సినిమా 'చిత్రం' తీస్తున్నప్పుడు, భరణి దగ్గరకు వచ్చి కథ వినిపించారట. అప్పటికే తేజ అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేస్తున్న కాలం నుంచే వీరిద్దరికీ మంచి పరిచయం ఉంది. కథ విన్న భరణికి అది బాగా నచ్చడంతో, "ఒకవేళ ఈ సినిమా హిట్ అయితేనే నాకు ఒక్క రూపాయి ఇవ్వు, లేదంటే వద్దు" అని తేజతో అన్నారట. ఆ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో మనందరికీ తెలిసిందే. సినిమా సూపర్ హిట్ అయ్యాక తేజ ఆయనకు లక్ష రూపాయలు ఇచ్చి తన కృతజ్ఞత చాటుకున్నారట. అప్పటి నుంచి తేజ తీసే ప్రతి సినిమా కథను భరణికి వినిపించడం ఒక సెంటిమెంట్‌గా మారిపోయింది.భరణి రచయితగా కూడా ఎంతో పేరు తెచ్చుకున్నారు. కానీ 'కోనసీమ కుర్రాడు' అనే సినిమాకు మాటలు రాస్తున్నప్పుడు ఆయన జీవితంలో ఒక వింతైన శత్రుత్వం మొదలైందట. అప్పటికే సగం స్క్రిప్ట్ రాసి హాస్పిటల్ పాలైన సీనియర్ రచయిత సత్యమూర్తి అనుమతి లేకుండా తను రాయలేనని భరణి మొండికేశారట. చివరికి సత్యమూర్తిని కలిశాక, ఆయన తనను ఆశీర్వదించడంతో ఆ పని పూర్తి చేశారట. అయినప్పటికీ, ఒక ఏడాది పాటు సత్యమూర్తి తనను ఏమంటారో అని భరణి భయపడుతూనే ఉండేవారట. చివరకు 'మురారి' సినిమా షూటింగ్ సమయంలో వీరిద్దరూ మళ్లీ కలిసినప్పుడు, సత్యమూర్తి ఆయనను ఎంతో ఆప్యాయంగా పలకరించడంతో ఆ భయం తొలగిపోయిందట. డబ్బు కంటే గౌరవానికి, స్నేహానికి ఎక్కువ విలువ ఇచ్చే వ్యక్తుల్లో భరణి ఒకరు. ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి ఉచితంగా పనిచేసి పెట్టడానికి కూడా ఆయన వెనకాడరు. అందుకే ఇన్నేళ్ల తర్వాత కూడా ఆయనను అందరూ ఒక గురువుగా, మార్గదర్శిగా చూస్తుంటారు.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?



తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## పుచ్చకాయను కోసేటప్పుడు నురుగు వస్తే జాగ్రత్త..



పుచ్చకాయను 35డిగ్రీల నుండి 45డిగ్రీల మధ్య ఉండే తీవ్రమైన ఎండలో గంటల తరబడి ఉంచినప్పుడు, దాని లోపల ఉష్ణోగ్రత పెరిగి సహజంగా ఉండే ఈస్ట్‌లు ఉత్తేజితమవుతాయి. దీనివల్ల పండులోని చక్కెరలు పులిసిపోయి వాయువులు విడుదలవుతాయి. పుచ్చకాయను కోసినప్పుడు లేదా పండుపై పగుళ్ల నుండి నురుగు బయటకు వస్తుందంటే అది లోపల పూర్తిగా కుళ్ళిపోయిందని అర్థం. ఇలాంటి పండును తింటే తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు కిడ్నీ ఫెయిల్యూర్ వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తవచ్చు. రసాయనాలు, బ్యాక్టీరియా ముప్పు పుచ్చకాయలు వేగంగా పెరగడానికి లోపల ఎర్రగా కనిపించడానికి కొందరు నైట్రేట్ ఎరువులు లేదా 'ఎరిత్రోసిన్ డై' వంటి నిషేధిత రసాయనాలను వాడుతుంటారు. పుచ్చకాయను కోసినప్పుడు లోపల ముదురు పసుపు రంగు చారలు లేదా పెద్ద రంధ్రాలు కనిపిస్తే అవి రసాయనాల ప్రభావం అని గుర్తించాలి. అలాగే, నేలపై పెరిగే ఈ పండ్ల తొక్కపై సాల్మోనెల్లా లేదా ఇ. కోలి వంటి బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. పండును కోసే ముందు దానిని శుభ్రంగా కడగకపోతే, ఆ బ్యాక్టీరియా కత్తి ద్వారా లోపలి గుజ్జుకు చేరి మన శరీరాన్ని అనారోగ్యానికి గురిచేస్తుంది.

మార్కెట్లో పుచ్చకాయను కొనేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరి:

ఎండలో ఉన్న పుచ్చకాయను తాకినప్పుడు అది వేడిగా ఉంటే కొనవద్దు. పండు ఎప్పుడూ బయటి వాతావరణం కంటే చల్లగా ఉండాలి.

పండును తట్టినప్పుడు మరీ గట్టిగా లేదా లోపల ఖాళీగా ఉన్నట్లు పటపటమని శబ్దం వస్తే అది లోపల కుళ్ళిపోవడానికి సిద్ధంగా ఉందని అర్థం.

పుచ్చకాయ తొక్కపై మెరుపు తగ్గి గోధుమ లేదా పసుపు రంగులోకి మారినా, కాండం దగ్గర జిగురుగా ఉన్నా అది పాడైపోయినట్లే.

కోయని పుచ్చకాయను గది ఉష్ణోగ్రతలో వారం రోజులు, కోసిన పండును ఫ్రిజ్‌లో 2-3 రోజులకు మించి ఉంచకూడదు. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దానిని ఎంచుకోవడంలో అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం. ఎల్లప్పుడూ తాజాగా కోసిన, శుభ్రమైన పండ్లనే తీసుకోవడం శ్రేయస్కరం.

గమనిక: ఈ సమాచారం ఆరోగ్య నిపుణుల హెచ్చరికలు వైద్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. పుచ్చకాయ తిన్న తర్వాత కడుపు నొప్పి, వాంతులు లేదా నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. పుచ్చకాయ తిన్న వెంటనే పాలు తాగడం లేదా ఎక్కువ నీరు తాగడం జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది.

## అతడిని వదులుకోకపోవడానికి 3 కారణాలవే




ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్లేఆఫ్ రేసు నుంచి జట్టు త్వరగానే నిష్క్రమించడంతో, కెప్టెన్ హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై నీలినీడలు ముసురుకున్నాయి. అతడిని జట్టు నుంచి తొలగిస్తారని లేదా వేరే జట్టుకు ట్రేడ్ చేస్తారని రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అయితే వాస్తవ పరిస్థితులను విశ్లేషిస్తే ముంబై మేనేజ్‌మెంట్ హార్దిక్‌ను వదులుకునే అవకాశం అస్సలు కనిపించడం లేదు. దానికి గల కారణాలను తెలుసుకుందాం.సొంత బిడ్డపై ముంబై మేనేజ్‌మెంట్‌కు ఉన్న నమ్మకం

హార్దిక్ పాండ్యా ఒకప్పుడు ముంబై ఇండియన్స్ స్కౌటింగ్ నెట్‌వర్క్ ద్వారా వెలుగులోకి వచ్చిన ఆటగాడు. 2015లో బరోడా తరపున ఆడుతున్న హార్దిక్‌ను జాన్ రైట్ గుర్తించి ముంబై జట్టులోకి తీసుకువచ్చారు. అప్పటి నుంచి ముంబై సాధించిన నాలుగు టైటిల్ విజయాల్లో హార్దిక్ కీలక పాత్ర పోషించారు. కేవలం బ్యాటర్ గా ఉన్న అతడిని ఒక మ్యాచ్ విన్నర్ ఆల్ రౌండర్ గా తీర్చిదిద్దింది ముంబై మేనేజ్‌మెంటే. అతడి బలాలు, బలహీనతలు మేనేజ్‌మెంట్‌కు బాగా తెలుసు కాబట్టి, ఒక్క సీజన్ వైఫల్యంతో అతడిని వదులుకోవడానికి వారు సిద్ధంగా లేరు.

భారత జట్టు కోసం నిరూపితమైన మ్యాచ్ విన్నర్

ఐపీఎల్ 2026లో హార్దిక్ గణంకాలు అంత ఆశాజనకంగా లేవు. ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో కేవలం 146 పరుగులు మాత్రమే చేసి, బౌలింగ్‌లోనూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అయితే అంతర్జాతీయ స్థాయిలో హార్దిక్ క్రేజ్ వేరు. ముఖ్యంగా 2024, 2026 టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత జట్టులో హార్దిక్ పోషించిన పాత్ర అద్వితీయం. ఒత్తిడిలో ఎలా ఆడాలో తెలిసిన అతడి వంటి వరల్డ్ క్లాస్ ఆల్ రౌండర్ ను వదులుకోవడం అంటే ప్రత్యర్థి జట్టుకు పెద్ద అవకాశం ఇచ్చినట్లేనని ముంబై భావిస్తోంది.



ప్రస్తుతానికి ప్రత్యామ్నాయ కెప్టెన్ ఎవరు?

హార్దిక్‌ను తొలగిస్తే జట్టు బాధ్యతలు ఎవరికి ఇవ్వాలనేది ముంబై ముందున్న పెద్ద ప్రశ్న. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజాలు ఉన్నప్పటికీ, వారంతా కెరీర్ ఆఖరి దశలో ఉన్నారు. అలాగే తరచుగా గాయాల బారిన పడే అవకాశం కూడా ఉంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒక యువ నాయకుడిని వెతకాలి అంటే వచ్చే మెగా వేలం వరకు వేచి చూడాల్సిందే. అంతవరకు అనుభవం ఉన్న హార్దిక్ పాండ్యానే జట్టును నడిపించడం ముంబైకి సురక్షితమైన మార్గం.

కేవలం ఆట పరంగానే కాకుండా, బ్రాండ్ విలువ పరంగా కూడా హార్దిక్ ముంబైకి ఎంతో ముఖ్యం. గుజరాత్ టైటాన్స్ నుంచి భారీ మొత్తంతో తిరిగి తెచ్చుకున్న ఆటగాడిని వెంటనే వదిలేయడం మేనేజ్‌మెంట్ వైఫల్యంగా మారుతుంది. అందుకే ఐపీఎల్ 2027లో కూడా హార్దిక్ పాండ్యా ముంబై జెర్సీలోనే కనిపించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం



APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 164 గురువారం 14- 05 - 2026 పేజిలు : 4 వెల. 2









## రొడ్డు ప్రమాదం... ఒకరు స్పాట్... మరోకరి పరిస్థితి విషమం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....**మార్కాపురంజిల్లా పొదిలి మండలం మాదాలవారిపాలెం సమీపంలో బైక్ కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.

108 సహయంతో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మృతుడు మర్రిచెట్లపాలెం నుంచి శ్రీశైలం కు బైక్ పై వెళుతున్నట్లు సమాచారం.

పూర్తి వివరాలు తెలియరావలసి ఉంది.

## అధికారులు మారిన వేళ పేర్లు మార్చడం మరిచారు

**లింగసముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** ఎం ఈ ఓ కార్యాలయంలో అధికారులు మారిన పేర్లు సిబ్బంది మార్చలేదు. ఎంఈఓ రవికుమార్, డి ఈ ఓ విజయ్ భాస్కర్ బదిలీపై వెళ్ళారు. ఎంఈఓ 1 మాల్యాద్రి, ఎంఈఓ 2 శివకుమార్, డి ఈ ఓ రేణుక ప్రస్తుతం అధికారులుగా ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేర్లను మార్చాలని కోరుతున్నారు.




## మహానాడు సన్నాహక సమావేశం!ఎంఎల్ఏ ఇంటూరి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**నెల్లూరుసమీపంలోని ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో – ఈనెల 27, 28, 29 తేదీలలోతెలుగుదేశం మహానాడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సన్నాహక కమిటీ సమావేశంకు – మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు బుధవారం హాజరయ్యారు.వేడుకకు వచ్చే అగ్రనేతలు, వీఐపీలు, అతిథులు,ప్రజాప్రతినిధులకు, ఆహ్వానం, వసతులు, భోజనాలు, వేదిక నిర్వహణపై నేతల సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.చివరిరోజు తరలివచ్చే లక్షలాదిమంది కార్యకర్తలకు రవాణా సౌకర్యం, భోజనాల ఏర్పాట్లపై పార్టీ నేతలకు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనలను చేశారు.మహానాడు వసతుల కమిటీలో సభ్యుడిగా కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు.లికందుకూరు నియోజకవర్గం నుంచి వేల సంఖ్యలో పార్టీనేతలు, కార్యకర్తలు మహానాడుకు హాజరవుతారని తెలిపారు ఏర్పాట్లకు సంబంధించి పార్టీ నియమించిన వివిధ కమిటీల కన్వీనర్లు, సభ్యులు సమన్వయంతో పనిచేసి, మహానాడును విజయవంతం చేయాలని పార్టీ పెద్దలు కోరారు.


## తొట్టె లలో నీటిని నింపండి! ఏడిఏ డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** ఎంజిఎన్ఆర్ జీఎస్ ద్వారా నిర్మించిన నీటి తొట్టెలలో వేసవి కాలంలో నీటిని నింపాలని వలేటివారిపాలెం, లింగసముద్రశీ ఏ డి ఏ డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు అన్నారు. పోకూరు పశువైద్యశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులకు తాగునీటి సమస్య ఉండకూడదని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు తదితరులతో మాట్లాడి నీటిని నింపాలని పేర్కొన్నారు. ఎండలు ఎక్కువగా ఉ ఒడటం వలన చెట్లు కింద పశువులను ఉంచాలని చెప్పారు. పశువులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు. ఆయా రికార్డులను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో వైద్య సిబ్బంది అశోక్, చౌదయ్య, మౌనిక, మహిత , తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి సిబ్బంది కునుకు తీరు ఇది

**లింగసముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** ఎంపీడీవో కార్యాలయ ఆవరణములో ఉన్న ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సిబ్బంది కునుకు తీస్తున్న సంఘటన బుధవారం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ఫోటోను బంధించారు. ఎండలు బాగా ఉన్నాయి సిబ్బంది అలిసిపోయి ప్రశాంతమైన వాతావరణంలో హాయిగా కునుకు తీస్తున్నారు. ఏపీఓ సమీర్ భాషను వివరణ కొరకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.....**ఈరోజు పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామం పెద్దారవీడు మాజీగ్రౌజ గుమ్మ గంగరాజు భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎర్రగొండపాలెంతెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, పెద్దారవీడు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రగొండపాలెం ఏఎంసీ చైర్మన్ సుబ్బారావు, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క శ్రీను....

## పాముల బెడదను తొలగించరా..




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** మండలములోని బడేవారిపాలెం సచివాలయం చుట్టూ పరిసర ప్రాంతాలు పిచ్చి మొక్కలతో పెరిగి ఉన్నాయి. మంగళవారం రెండుసార్లు పాము సంచరిం చింది. ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని సిబ్బంది హడల్ లె త్తిపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చి చెట్లు నుంచి తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## బస్సు ప్రమాద బాధితులకు చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**ఈ ఏడాది మార్చి 26వ తేదీన మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన బస్సుప్రమాదంలో, వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన ఒక మహిళ చనిపోగా, ఇద్దరు గాయపడ్డారు. ఘటనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అంక భూపాలపురం వెళ్లి, బాధిత కుటుంబాలనుపరామర్శించారు. ప్రభుత్వం పంపించిన చెక్కులను వారికి అందించారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన బండారు పద్మ కుటుంబానికి రూ5 లక్షలు మంజూరు కాగా, ఆమె తల్లి అనంతమ్మకు ఆయన చెక్కు అందించారు. పద్మ పిల్లలు ఇద్దరినీ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ స్కూల్ లో చదివిస్తామని హామీ ఇచ్చారు. తీవ్రంగా గాయపడ్డ బత్తుల మణెమ్మ ను పరామర్శించిన ఆయన. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. రూ2 లక్షల చెక్కును ఆమె భర్త వెంకటయ్యకు అందించారు. ఒంగోలు రిమ్స్ ఆర్ఎం తో మాట్లాడి, మణెమ్మకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. మరో బాధిత చిన్నారి బత్తుల రోహన్ ను పరామర్శించారు. బాలుడి తల్లి శ్రీలక్ష్మికి 2 లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. రోహన్ చదువుకు అన్నివిధాలా సహాయం అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబస్సు ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, బాధిత కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించిందని గుర్తుచేశారు. తాను ఆసుపత్రులకు వెళ్లి బాధితులనుపరామర్శించానన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు పెగడ శ్రీను, మోహన్, బండారు సోమరాజు, మాల్యాద్రి, పంది లక్ష్మీనారాయణ, సిరిగిరి కొండారెడ్డి, నరసింహం, వలేటి మధు తదితరులు పాల్గొన్నారు.

## మూత్రశాలకు నీటి వసతినీ కల్పించరా సార్!



వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, మండల విద్యాశాఖ కార్యాలయములో టాయిలెట్స్ నిరుపయోగంగా ఉన్నాయి. మండలములోని ఆయా ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినీలు సమావేశంలకు వస్తుంటారు. మూత్ర, మల విసర్జన చేయడానికి వారి బాధలు అన్నీ , ఇన్నీకావు. ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి పైపు కనెక్షన్ ఏర్పాటు చేసి నీటి వసతిని కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## బంగారు వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండాలి! డీఎస్పీ బాలసుబ్రమణ్యం



కందుకూరుటౌన్, బంగారు వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం సూచించారు. డిఎస్పి కార్యాలయము లో బంగారు వ్యాపారస్తుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన బంగారు వ్యాపారస్తులకు తగు సూచనలు, సలహాలను అందజేశారు. బంగారం చాలా రేటు పెరిగిన దృశ్య కొన్నిచోట్ల దొంగతనాలు జరిగిన నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు. బంగారు వ్యాపారస్తులు మంచి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, షాపుల్లో తెలిసిన వారిని మాత్రమే గుమస్తాలుగా చేర్చుకోవాలని, షాపులు ముందు వెలుతురు ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని, ఎప్పుడు ఒక వాచ్మెన్ ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు అని అనుమానం వస్తే వెంటనే తమకు తెలియపరచాలని అన్నారు. షాపుల్లో బంగారు వస్తువులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, రాత్రిపూట ఎవరైనా షాపులు తెలిస్తే బజర్ సౌండ్ ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై కే శివ నాగరాజు, గోల్డ్ షాప్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, విపిజి జువెలరీ యజమాని సుకుమార్ గుప్తా, సురేష్, సుబ్బారావు, ఆరికట్ల ప్రసాద్, వేముల పార్ధు తదితర బంగారు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## తల్లిని హింసించిన వ్యక్తి అరెస్టు



క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూర్ టౌన్ ,రెండు రోజుల క్రితం పట్టణంలోని పోతురాజు మిట్ట వద్ద నివసించే ఒక తల్లిని హింసించినట్లుగా సోషల్ మీడియాలో వచ్చిన వీడియో చూసిన వెంటనే స్పందించిన టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు పోతురాజు మిట్ట వెళ్లి చుట్టుపక్కల వారందరినీ విచారించి సదరు బాదితురాలి యొక్క సమీప బంధువులు ఇచ్చిన రిపోర్టు మేరకు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి,సదరు వ్యక్తి ని అరెస్టు చేసారు.సదరు వ్యక్తిని కోర్టు వారి ఎదుట హాజరు పరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్నవారికి గౌరవప్రదంగా జీవించే హక్కు ఉంటుందని, వారిని గౌరవప్రదంగా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని ఎవరైనా హింసించిన లేదా ఏ రకంగా నైనా ఇబ్బంది పెట్టిన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలనుతీసుకుంటామని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే




క్రైం కౌంటర్ న్యూస్ మే 13: స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లే. దాదాపుగా ఈ ఏడాది సెప్టెంబరు లోనే ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలు స్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యా లయంలో మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక శాఖల ఉ న్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావా లని, ఓటర్ల జాబితాలను అప్‌డేట్ చేయాలని సూచించడం దీనికి బలం చేకూర్చు తోంది. అయితే ముందుగా పంచాయతీల ఎన్నికలా లేదా ఎంపీటీసీ, జడ్పీటీసీ లేదా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయా అన్నది తేలాల్సి ఉంది. జిల్లాల పునర్వి భజన జరిగినా ఇప్పటివరకు జిల్లా పరిషత్‌లు ఉమ్మడి జిల్లాల పరిధిలోనే ఉన్నా యి. ఇప్పటివరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 48 జడ్పీటీసీలు, 937 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ఈ పాలకవర్గం గడువు సెప్టెం బరు 23తో ముగుస్తుంది. అయితే జిల్లాల పునర్విభజన అనుసరించి జిల్లా పరిష త్‌లు జూలైలో పునర్విభజన జరిగితే ఏలూరు జిల్లాలో 27 జడ్పీటీసీలే ఉంటాయి. ఇక పంచాయతీల విషయాని కొస్తే జిల్లాలో 547 పంచాయతీలు ఉన్నాయి.

పంచాయతీల్లో ఓటర్లు 12,95,020

ఇప్పటికే గత ఏప్రిల్ 15న పంచాయతీల వారీగా రూపొందించిన ఓటర్ల జాబితాలను అయా పంచాయతీల్లో ప్రదర్శనకు వుంచారు. వాటి ప్రకారం జిల్లాలో 12లక్షల 95వేల 20 మంది ఓటర్లు ఉండగా ఇందులో 6,59,930 మంది మహి ళలు, 6,35,047 మంది పురుషులు, 43 మంది ఇతర ఓటర్లు ఉన్నారని జిల్లా పంచాయతీ శాఖ నివేదికలు చెబుతున్నాయి. ఇక జిల్లాలో పంచాయతీల వారీగా పరిశీలిస్తే 5,680 వార్డులు ఉన్నాయి. ఏలూరు డివిజన్‌లో 11 మండలాల్లో 2,568 వార్డులు, జంగారెడ్డిగూడెం డివిజన్‌లో 10 మండలాల్లో 1,748 వార్డులు, నూజి వీడు డివిజన్‌లో 1,364 వార్డులు ఆయా పంచాయతీల్లో ఉన్నాయి. ప్రస్తుతం ఓట ర్ల జాబితా ప్రక్రియ పూర్తిగా అప్‌డేట్ అయితే ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలు, వార్డుల విభజన వంటి ప్రక్రియలు జరిగే అవకాశాలు వున్నాయి. జనగణన తర్వాత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గ్రామాల్లో ఎన్నికల వేడి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండటంతో గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలైంది. పంచాయతీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి కాకపోయినా ఎవరికి వారు తమ గ్రామాల్లో ఈ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల కోసం దృష్టి సారించారు. ఈ ఎన్నికలను అధికార కూటమి పక్షాలతో పాటు ప్రతిపక్ష పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటి నుంచే స్థానిక సంస్థలకు సంబంధించి అభ్యర్థులను ఎంపిక చేసుకుని ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి.

# మరో మూడు నెలలు మాత్రమే గడువు అందని గౌరవ వేతనం




క్రైం కౌంటర్ న్యూస్ మే 13: వాళ్లు పేరుకు మాత్రం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు. వారు హాజరు కాకపోతే కోరం లేదని సమావేశాన్ని వాయిదా వేస్తారు. వారి అధికారాలు కూడా అంతంత మాత్రమే. దీంతో ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోతున్నారు. అయినా ఎంపీటీసీలు ఎన్నికలలో పోటీచేసి గెలుస్తున్నారు. కానీ వారికి తగిన గౌరవం దక్కడం లేదు. దీనికి నిదర్శనం... నెలకు వారికి ఇచ్చే రూ.3వేల గౌరవ వేతనం కూడా మూడేళ్లుగా ఇవ్వకపోవడం. ఈ ధోరణి చాలా నిర్లక్ష్యమేగాక అవమానకరమని, ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు ఎంపీటీసీలు వివర్శిస్తున్నారు. మూడేళ్లుగా గౌవర వేతనం అందక పోవడంతో పలుమార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం కనిపించడం లేదని ఎంపీటీసీలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు కూడా ఎంపీటీసీలపట్ల సానుభూతి చూపుతున్నారే కాని వారి సమస్యను పరిష్కరించడం లేదు. దీంతో గోనెగండ్ల మండలంలోని పలువురు ఎంపీటీసీలు మండల సర్వసభ్య సమావేశాలకు కూడా హాజరు కావడం లేదంటే అతిశయోక్తి కాదు. గోనెగండ్ల మండలంలో 21 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వీరులో పెద్ద నేలటూరు–2లో టీడీపీకి చెందిన ఎంపీటీసీ ఉన్నారు. మిగిలిన 20 మంది ఎంపీటీసీలు వైసీపీకి చెందిన వారే. వైసీపీ ప్రభుత్వంలో కూడా వారికి సకాలంలో గౌరవవేతం అందలేదు. అప్పటి సీఎం జగన్ హయాంలోనే ఎంపీటీసీ గౌవరం వేతనంను విడుదల చేయకుండా నిలిపివేశారు.

మరో మూడు నెలలు మాత్రమే గడవు

ఎంపీటీసీల పదవీ కాలం మరో మూడు మాసాలలో(సెప్టెంబరు) ముగియనుంది. తమకు అంతలోపు మొత్తం గౌరవ వేతనం ప్రభుత్వం విడుదల చేస్తుందా లేదా అని ఎంపీటీసీలు ఎదురు చూస్తున్నారు. పదవిలో ఉన్నప్పుడు అధికారులు, నాయకులు తమను పట్టించుకున్న దాఖాలాలు లేవని, పదవీ కాలం అయ్యాక ఇక ఎవరు పట్టించుకుంటారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వంలోనైనా కదలిక వచ్చేనా

కూటమీ ప్రభుత్వం వచ్చిన తరువాతైనా తమకు గౌరవ వేతనం వస్తుందని చాలామంది ఎంపీటీసీలు ఎదురు చూశారు. ఈ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్నా ఇంత వరకు ఎంపీటీసీల గౌరవ వేతనం ఇవ్వలేదు. వైసీసీ హయంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికలను టీడీపీ బహిష్కరించింది. దీంతో చాల తక్కువ మంది టీడీపీ ఎంపీటీసీలు గెలిచారు. 90 శాతం మంది వైసీపీకి చెందిన ఎంపీటీసీలే. దీంతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం తమపై చిన్న చూపు చూస్తున్నదని వారు ఆవేదన చెందుతున్నారు.

గౌరవ వేతనం విడుదల చేయండి

మాకు గౌరవ వేతనం అందక 36 నెలలు అయింది. ప్రతిసారి అధికారుల దృష్టికి ఎంపీటీసీ సంఘం నాయకులు తీసుకువెళుతున్నారు. అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదు. మరో మూడు నెలలలో మా పదవీకాలం ముగియనుంది. ఆలోగా మాకు రావాల్సిన గౌరవ వేతనం ప్రభుత్వం విడుదల చేయాలి. – వెంకట్రామిరెడ్డి,ఎంపీపీ. అలువాల.

ప్రతి నెల బిల్లులు పెడుతున్నాం

ఎంపీటీసీల గౌరవ వేతనం పెండింగ్‌లో ఉన్నమాట వాస్తవమే. ప్రతి నెల మండలంలోని 21 మంది ఎంపీటీసీల గౌరవ వేతనం బిల్లులను తయారు చేసి పెడుతున్నాం. ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉంది.

# తెల్లబంగారం ఖరీఫ్ సీజన్లో అమలు

**వేరుశనగ రూ.7,517, వరి ధాన్యం రూ.2,461**

**మొక్కజొన్న రూ.2,410, జొన్నలు రూ.4,073**

**14 ఉత్పత్తులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం**

**2026–27 ఖరీఫ్ సీజనలో అమలు**



క్రైం కౌంటర్ న్యూస్ మే 13: దేశంలో వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర (ఎంఎ?సపీ) పెంచుతూ బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగి కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన పంటలైన తెల్లబంగారం పత్తి, వరి, పప్పుధాన్యలు, నూనెగింజలు సహా 14రకాల పంటలకు మద్దతు ధరలను పెంచారు. 2026–27 ఖరీఫ్ సీజనకు ఈధరలు వర్తిస్తాయి. గతేడాది ఎంఎ?సపీతో పోలిస్తే. క్వింటాపై పత్తి, రూ.557, వేరుశనగ రూ.254, వరి ధాన్యం రూ.72, జొన్నలు రూ.324 పెరిగాయి. అన్నదాతలకు కేంద్రం 'మద్దతు'గా నిలిచిందని అధికార పక్షం నాయకులు పేర్కొంటున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ధరలు భారీగా పెరిగాయి. ఆ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలు పెంచలేకపోయారని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఖరీఫ్ సీజన ప్రారంభానికి ముందే కనీస మద్దతు ధర ప్రకటించడంతో లాభదాయకమైన పంటలు సాగు చేసుకోవడానికి రైతులకు వెసులుబాటు కలుగుతుంది.

రైతుల్లో హర్షం

ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. కర్నూలు జిల్లాలో పత్తి, ఉల్లి, మిపర అధికంగా సాగు చేస్తే.. నంద్యాల జిల్లాలో వరి, మొక్కజొన్నలు ప్రధానంగా సాగు చేస్తున్నారు. 2026–27 ఖర?ఫలో కర్నూలు జిల్లాలో 4,22.550 హెక్టార్లు, నంద్యాల జిల్లాలో 2,10,475 హెక్టార్లు కలిపి 6,33,025 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జూన 15 నుంచి ఖరీఫ్ సీజన ప్రారంభం కానుంది. ఇప్పటికే రైతులు దుక్కులు దున్ని పొలాలు సాగు సన్న ద్ధం చేస్తున్నారు. బోరుబావుల కింద పత్తి సాగు చేపట్టారు. ప్రతి ఏటాలాగానే ఈ ఏడాది కూడా ఖరీఫ్ సీజనకు ఉందే కనీస మద్దతు ధర పెంచడంపై రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

పెట్టుబడులకు అనుగుణంగా.. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలపై అన్నదాతల్లో ఆశ.. నిరాశలు వ్యక్తమవుతున్నాయి. పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు, పెట్టుబడులకు అనుగుణంగా మద్దతు ధరలు పెంచలేదనే పలువురు రైతులు అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 3.45 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేస్తారని అంచనా. ఒక్క కర్నూలు జిల్లాలోనే 2.35 లక్షల హెక్టార్లలో సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ అధికారుల ప్రణాళిక. గతేడాది లాంగ్ స్టేబుల్ పత్తి క్వింటా మద్దతు ధర రూ.8,110, మీడియం స్టేబుల్ పత్తి రూ.7,710 ఉంటే, ఈ ఏడాది రూ.8,667, రూ.8,267 పెంచారు. క్వింటాపై రూ.557 పెరిగింది. 6.9–7.2 శాతం ఎంఎ?సపీ పెరగడంతో పత్తి రైతులకు కొంత ఊరట లభిస్తుంది. సాగు ఖర్చులు పెరగడంతో క్వింటా రూ.9వేలు చేసి ఉంటే అన్నదాతకు మరింత లాభసాటిగా ఉంటుందని అంటున్నారు.

రెండేళ్లతో పోలిస్తే.. నంద్యాల జిల్లాలో కేసీ కెనాల్, తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీ కాలువ.. వంటి సాగునీటి వనరులు ఉన్నాయి. ప్రధానంగా ఖర?ఫలో 1.65లక్షల ఎకరాల్లో (65,787 హెక్టార్లు) వరి ధాన్యం సాగు చేస్తున్నారు. డీఏపీ, కాంప్లెక్స్ రసాయన ఎరువుల ధరలతో పాటు పురుగు మందులు ధరలు భారీగా పెరగడంతో రెండేళ్లతో పోలిస్తే సాగు ఖర్చులు 25–30 శాతానికి పైగా పెరిగాయి.

# భోగాపురం ఎయిర్‌పోర్టు పనుల చివరి దశ



**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** గత టీడీపీ ప్రభుత్వంలో 2708 ఎకరాల భూసేకరణ అనంతరం అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న నారాచంద్రబాబునాయుడు 2019 ఫిబ్రవరి 14న భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పనులు చేపట్టకుండా కాలయాపన చేసింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా 2023 మే3న శంకుస్థాపన చేశారు. పనులు తూతూమంత్రంగా చేపడుతూ గత ప్రభుత్వంలో 26శాతం మాత్రమే చేయగలిగారు. కాగా 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక విమానాశ్రయం కీలక మలుపు తిరిగింది. ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 2026 జూలై నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. నిర్మాణ పనులను పరుగులు పెట్టించారు. ఇదే సమయంలో పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ఎప్పటికప్పుడు విమానాశ్రయ నిర్మాణాన్ని పరిశీలిస్తూ సమీక్షిస్తూ వచ్చారు. పనులు చివరి దశకు చేరుకొన్నాయి. జూలైలో ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నారు. ఇటీవల ట్రయల్ రన్ కూడా విజయవంతం అయింది.

ఏడాదిలో 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే విధంగా ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపట్టారు. తాగునీరు, విద్యుత్ పనులు పూర్తి అయ్యాయి. ఉత్తరాంధ్ర సాంస్కృతి ప్రతిబింబించేలా రూపురేఖలు ఉన్నాయి. జాతీయరహదారి-16ని ఎయిర్‌పోర్టు రహదారితో కలిపే విధంగా అమటాంరాయవలస సమీపంలో చేపట్టిన ట్రంపెట్ నిర్మాణం దాదాపు పూర్తికావొస్తోంది. అలాగే విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు రావాలంటే సుమారు 55 కిలోమీటర్లకు పైగా దూరం ఉండడంతో తక్కువ సమయంలో వచ్చేందుకు అప్రోచ్ రహదారులను సిద్ధం చేస్తున్నారు. ఎయిర్‌పోర్టు అధికారులు, సిబ్బంది నివాస గృహాలు సైతం కొలిక్కి వచ్చాయి. రామచంద్రపేట సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటుచేశారు. నందిగాం సమీప చంపావతి నది నుంచి ఎయిర్‌పోర్టుకు అవసరమైన తాగునీరు సరఫరా కానుంది.

ఎయిర్‌పోర్టుకు అనుసంధానంగా అభివృద్ధి పనులు

విశాఖ జిల్లా భీమిలి నుంచి భోగాపురం వరకు ఆరు రహదారుల బీచ్‌కారిడర్ నిర్మాణం జరగనుంది. ఎయిర్‌పోర్టు సమీపంలో విశాఖ జిల్లా భీమిలి మండలం అన్నవరం పరిధిలో ఒబెరాయ్ హోటల్‌తో పాటు మరికొన్ని స్టార్ హోటళ్ల నిర్మాణం జరుగనుంది. ఫైవ్ స్టార్ హోటల్స్ రానున్నాయి. ఏవియేషన్ యూనివర్సిటీ తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఎలక్ట్రికల్ బస్సులు నడిపేలా ఎయిర్‌పోర్టు నిర్వాహకులు ఆర్‌టీసీ అధికారులకు ప్రతిపాదనలు పంపించారు.

ప్రత్యేకతలు దేశంలో ఎక్కడా లేని విధంగా 3.8 కిలోమీటర్ల మేర రన్‌వే ఈ ఎయిర్‌పోర్టు ప్రత్యేకత. ఇప్పటికే అత్యాధునిక ఎయిర్‌పోర్టులుగా ముంబయి, ఢిల్లీ సమీపంలోని నొయిడా ఉన్నాయి. ఇప్పుడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సైతం వాటి సరసన చేరనుంది. మత్స్య ఆకారంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయం, కళలు ఉట్టిపడేలా విమానాశ్రయంలో ఇంటీరియర్ డిజైన్ చేశారు. ఎయిర్‌పోర్టుకు దగ్గరగా 500 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం రిజర్వులో పెట్టింది. అక్కడ పర్యాటక, ఇతరత్రా నిర్మాణాలు చేపట్టనున్నారు.




# ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటయిన సంక్షేమ బోర్డుకు తిరుపతి జిల్లా కలెక్టరు వెంకటేశ్వర్‌ను సభ్యుడిగా నామినేట్ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి రాష్ట్ర స్థాయి సంక్షేమ బోర్డును 2025 ఫిబ్రవరి 14 ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ బోర్డులో చట్టబద్ధమైన అవసరాలను గుర్తించడానికి నాలుగవ కేటగిరీలో కొంతమంది సభ్యులను నామినేట్ చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. తాజాగా బుధవారం ఐదుగురిని బోర్డు సభ్యులుగా ప్రభుత్వం నామినేట్ చేయగా అందులో తిరుపతి జిల్లా కలెక్టరుకు చోటు దక్కింది. రాయలసీమ రీజియన్‌కు సంబంధించిన ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు ప్రతినిధిగా వ్యవహరించనున్నారు. తిరుపతి కలెక్టరుతోపాటు ఆంధ్రా రీజియన్‌కు విశాఖపట్నం కలెక్టరును నామినేట్ చేయగా మరో ముగ్గురిని సామాజిక సేవా కార్యక్రమాలకు సంబంధించిన ప్రజా సంఘాల నుంచి నామినేట్ చేస్తూ మహిళా శిశు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

# మహిళా సంఘాల లో అసంతృప్తి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** జిల్లాలో మహిళా సంఘాలకు అన్ని విధాలా తోడ్పాటు నిచ్చేందుకు ప్రభుత్వం గ్రామ సంఘ సహాయకురాల (వీవోఏ) నియామకానికి శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఈ ఏడాది మొదట్లోనే విడుదల చేసింది. కానీ ఆ ప్రక్రియ ఇంకా కార్యరూపం దాల్చలేదు. దీంతో మహిళా సంఘాలు వాటి కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి. జిల్లాలో 567 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. 19,957 వరకూ మహిళా సంఘాలు ఉన్నాయి. వాటిల్లో 2,22,104 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వారికి గ్రామైక్య సంఘాల వీవోఏల ద్వారా బ్యాంక్ లింకేజీలు, ఉన్నతి, స్త్రీనిధి వంటి రుణాలు ఇప్పించడం, అవసరమైన బుక్కుల్లో తీర్మానాలు రాయడం వంటి 15 రకాల సేవలు అందిస్తున్నారు. అయితే గ్రామాల్లో మహిళా సంఘాలు ఎక్కువవడంతో వీవోఏలపై పనిభారం పెరిగింది. దీంతో ప్రభుత్వం ఆదేశిస్తున్న కొన్ని కార్యక్రమాలను సకాలంలో చేయలేకపోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర సర్కారు.. 30 మహిళా సంఘాలకు ఒక వీవోఏను నియమించాలని ఆదేశించింది. ఈ మేరకు ఏపీఎం పర్యవేక్షణలో మండల సమాఖ్యలో సీసీలు, గ్రామ సంఘ అధ్యక్షులు ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామైక్య సంఘాలను విభజించి... తీర్మానాలు రాసి జిల్లా సమాఖ్యకు పంపించారు. అయితే నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇంతవరకు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు రాలేదు. దీంతో గతంలో ఉన్న గ్రామ వీవోఏలు ఒత్తిడికి గురవుతున్నారు. గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాల పని అంతా వారే చేసుకోవాల్సి వస్తోంది. ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి వస్తోంది. ప్రస్తుతంజిల్లాలో గ్రామైక్య సంఘాలు 567 ఉండగా.. అదనంగా 58 వరకు ఏర్పడ్డాయి. అంటే 58 వీవోఏలను నియమించాల్సి ఉంది. కానీ నియా మకంలో జాప్యం జరుగుతుండడంతో అటు గ్రామైక్య సంఘాలు, ఇటు మహిళా సంఘాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల 561 మంది వీవోఏలకు కొత్తగా సెల్‌ఫోన్లు ఇచ్చారు. అందులో ఉన్న మహిళా సంఘాల యాప్‌లపై అవగాహన కల్పించారు. కానీ ఈ నూతన వీవోఏల నియా మకం మాత్రం చేపట్టలేదు. ఇదిలా ఉండగా.. పాత గ్రామైక్య సంఘాల్లోని వీవోఏలు మహిళా సంఘాలకు సహకరించడం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని జిల్లావాసులు కోరుతున్నారు.

రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు వచ్చాక..

రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు వచ్చిన తరువాత.. నూతన, పాత గ్రామ సంఘం తీర్మానం, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ఇనిస్టిట్యూషన్ బిల్డింగ్ (ఐబీ) ఏపీఎంకు సంబంధిత ఏపీఎం పంపిస్తారు. ఆయన వీటిని సెర్ప్‌లో ఉన్న ఐబీ విభాగానికి పంపించాలి. వారు టెక్నికల్ పర్సన్ ద్వారా ఈ నూతన గ్రామ సంఘాలను వెబ్‌లో చేర్పుల జాబితాలో పొందుపరుస్తారు. అక్కడ నూతన సంఘాలకు అనుమతులు లభిస్తుంది. నూతన గ్రామ సంఘాలకు ఒక వీవోఏ అవసరమని బడ్జెట్ ఇవ్వాల్సి ఉంది. అప్పుడు ఫైనాన్స్ అనుమతి ఇవ్వాలి. నిబంధనల ప్రకారం వీవోఏ తీర్మానంలో ఏపీఎం లాగిన్‌లో అప్రూవల్ ఇవ్వాలి. దీనిని సెర్ప్‌లో అనుమతిస్తే వీవోఏకు బడ్జెట్ రిలీజ్ చేయాలి. మరి ఈ ప్రక్రియ అంతా ఎప్పటికి పూర్తవుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై వెలుగు ఏపీఎం -బి.శివున్నాయుడును వివరణ కోరగా.. 'నూతన గ్రామైక్య సంఘాల ఏర్పాటు, వీవోఏల నియామక విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంది. ఇంకా వీవోఏల రిజిస్ట్రేషన్ పత్రాలు రాలేదు. త్వరలో ఈ ప్రక్రియ పూర్తవుతుంది.' అని తెలిపారు.

# గంజాయి స్వాధీనం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** ఒడిశా నుంచి జార్ఖండ్ రాష్ట్రానికి తరలిస్తున్న ఐదు కిలోల గంజాయిని బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆ వివరాలిలా ఉన్నాయి.. జార్ఖండ్ రాష్ట్రం వెస్ట్ సింగ్‌భూమ్ జిల్లాకు చెందిన రాజ్నా అభిషేక్ రాజ్‌సింకు ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి జార్ఖండ్ రాష్ట్రానికి వెళ్లేందుకు గాను ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్‌ఫాంకు వచ్చాడు. ఆర్థిక పరిస్థితి బాగులేక పోవడంతో తన బంధువు అయిన అనురాగ్ ఫట్ గంజాయి వ్యాపారికి తనకు పని కల్పించాలని కోరినట్లు తెలిపాడు. అతనిని కలిసి ఒడిశా రాష్ట్రం కాంథామాల్ ప్రాంతం నుంచి గంజాయి తీసుకువచ్చినపుడు తనకు సాయంగా ఉంటే ఒక పర్యాయానికి రూ.10 వేలు ఇస్తానని చెప్పాడన్నారు. రాజ్నా అభిషేక్ కాంథామాల్ వెళ్లి కరణ నాయక్ నుంచి సుమారు ఐదు కిలోల గంజాయి తీసుకురమ్మన్నాడని చెప్పారు. అతడు చెప్పిన విధంగా బుధవారం సాయంత్రం గంజాయి పట్టుకుని భువనేశ్వర్ మీదుగా జార్ఖండ్ తీసుకువెళ్లేందుకు రైలు నిలయానికి వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి సోంపేట కోర్డులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఎస్పీ మహేశ్వర్ రెడ్డి అభినందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ముకుందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో చేపడుతున్న ఆర్వోబీల నిర్మాణం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** జిల్లాలో రికార్డు స్థాయిలో చేపడుతున్న ఆర్వోబీల నిర్మాణాన్ని వేగవంతంచేసి, రాబోయే రెండేళ్లలోగా పూర్తిచేస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. బు?ధవారం ఆయన ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి జిల్లా ఉన్నతాధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో కొన సాగుతున్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో త్వరలో శ్రీకాకుళం కొత్త రూపు సంతరించుకోనుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

- జిల్లా ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీర్చి, సాఫీ ప్రయాణాన్ని చేరువ చేసేందుకు ఆర్వోబీల నిర్మాణం అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న భూసమస్యల పరిష్కారానికి వెంటనే ఒక పూర్తిస్థాయి నోడల్ అధికారిని నియమించాలని అధికారులను ఆదేశించారు.
- చారిత్రక అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాల సమగ్ర అభివృద్ధిపై మంత్రి ఈ సమీక్షలో ప్రత్యేకంగా చర్చించారు. మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు, పరిశ్రమల ప్రోత్సాహానికి ఎంఎస్ఈ పార్కుల పనులను వేగవంతం చేయాలన్నారు. ఎయిర్‌ఫోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులతో జిల్లా గ్రంథాలయం ఆధునీకరణతో పాటు, కొత్తగా 4 పబ్లిక్ పార్కుల అభివృద్ధికి తక్షణ చర్యలు





తీసుకోవాలని స్పష్టంచేశారు.

- జిల్లాలో వైద్య సేవలను మరింత మెరుగుపరచడంలో భాగంగా రిమ్స్, జీజీహెచ్ అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా పాత్రునివలస వద్ద స్టేడియం నిర్మాణ పనులు, నగరంలోని కేఆర్ స్టేడియం ఆధునీకరణ పనుల పురోగతిపై ఆరా తీశారు.
- జిల్లాలో ఉన్న అపార వనరులను, సామర్థ్యాన్ని ప్రదర్శించి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని మంత్రి సూచించారు. మౌలిక సదుపాయాల వృద్ధి, ఆర్థిక పురోగతి ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించాలన్నారు. ఈ దిశగా అధికారులంతా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.
- ఈ నెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లపై మంత్రి రామ్మోహన్‌నాయుడు అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మంత్రి ప్రైవేటు సెక్రటరీ శ్రీకేష్ లాత్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్య

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** మండలంలోని డీ కొండాపురం గ్రామంలో తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మహిళలు వాపోతున్నారు. ప్రతి రోజూ కొళాయి లకు ఐదు లేదా పది నిమిషాలు తాగునీరు వదిలితే ఒక్కొక్క ఇంటికి ఒక బిందె కంటె ఎక్కువ నీరు దొరకడం లేదంటున్నారు. అదే విధంగా శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నీరు గత కొద్దిరోజుల నుంచి రాకపోవడంతో గ్రామంలో తాగునీటి కోసం కష్టాలు ఏర్పడిన ట్లు తెలిపారు.గ్రామంలో తాగునీటికి సంబంధించిన గ్రామ పంచా యతీ మోటార్లు ఉన్నప్పటికీ వేసవికాలం కావడంతో భూగర్భజలా లు తగ్గిపోవడంతో తాగునీరు తక్కువగా వస్తున్నట్లు వారు పేర్కొ న్నారు. ప్రతినిత్యం తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి తాగునీరు అందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు: వజ్రకరూరుర మండలపరిధిలోని కొనకొండ్ల గ్రామంలో తాగునీటి కోసం మహిళలు ఆందోళన చేపట్టారు. ఉరవకొండ- గుంతక ల్లు ప్రధాన రహదారిపై బుధవారం వారు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన తెలిపారు. పది రోజులుగా నీళ్లు రాకపోతే తాము ఏమి తాగాలని వాపోయారు. రహదారిపై బైఠాయించ డంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయి, ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ నాగస్వామి అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. రెండ్రోజుల్లోగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# సినిమా



## కుండబద్దలు కొట్టిన తనికెళ్ల భరణి..

టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా.. రచయితగా కూడా మంచి మార్కులు తెచ్చుకున్నారు తనికెళ్ల భరణి. తన సినీ ప్రయాణంలో ఎదురైనా ఆసక్తికర మలుపులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారాయన. ఆయన మాటలు వింటుంటే సినిమా రంగం ఎంత చిత్రవిచిత్రంగా ఉంటుందో మనకు అర్థమవుతుంది. ముఖ్యంగా 'చిత్రం' సినిమా విషయంలో ఆయన తీసుకున్న ఒక సాహసోపేతమైన నిర్ణయం గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఆ సినిమా కోసం ఆయన కేవలం ఒక్క రూపాయి మాత్రమే రెమ్యునరేషన్‌గా తీసుకున్నారట!దర్శకుడు తేజ తన మొదటి సినిమా 'చిత్రం' తీస్తున్నప్పుడు, భరణి దగ్గరకు వచ్చి కథ వినిపించారట. అప్పటికే తేజ అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేస్తున్న కాలం నుంచే వీరిద్దరికీ మంచి పరిచయం ఉంది. కథ విన్న భరణికి అది బాగా నచ్చడంతో, "ఒకవేళ ఈ సినిమా హిట్ అయితేనే నాకు ఒక్క రూపాయి ఇవ్వు, లేదంటే వద్దు" అని తేజతో అన్నారట. ఆ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో మనందరికీ తెలిసిందే. సినిమా సూపర్ హిట్ అయ్యాక తేజ ఆయనకు లక్ష రూపాయలు ఇచ్చి తన కృతజ్ఞత చాటుకున్నారట. అప్పటి నుంచి తేజ తీసే ప్రతి సినిమా కథను భరణికి వినిపించడం ఒక సెంటిమెంట్‌గా మారిపోయింది. భరణి రచయితగా కూడా ఎంతో పేరు తెచ్చుకున్నారు. కానీ 'కోనసీమ కుర్రాడు' అనే సినిమాకు మాటలు రాస్తున్నప్పుడు ఆయన జీవితంలో ఒక వింతైన శత్రుత్వం మొదలైందట. అప్పటికే సగం స్క్రిప్ట్ రాసి హాస్పిటల్ పాలైన సీనియర్ రచయిత సత్యమూర్తి అనుమతి లేకుండా తను రాయలేనని భరణి మొండికేశారట. చివరికి సత్యమూర్తిని కలిశాక, ఆయన తనను ఆశీర్వదించడంతో ఆ పని పూర్తి చేశారట. అయినప్పటికీ, ఒక ఏడాది పాటు సత్యమూర్తి తనను ఏమంటారో అని భరణి భయపడుతూనే ఉండేవారట. చివరకు 'మురారి' సినిమా షూటింగ్ సమయంలో వీరిద్దరూ మళ్లీ కలిసినప్పుడు, సత్యమూర్తి ఆయనను ఎంతో ఆప్యాయంగా పలకరించడంతో ఆ భయం తొలగిపోయిందట. డబ్బు కంటే గౌరవానికి, స్నేహానికి ఎక్కువ విలువ ఇచ్చే వ్యక్తుల్లో భరణి ఒకరు. ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి ఉచితంగా పనిచేసి పెట్టడానికి కూడా ఆయన వెనకాడరు. అందుకే ఇన్నేళ్ల తర్వాత కూడా ఆయనను అందరూ ఒక గురువుగా, మార్గదర్శిగా చూస్తుంటారు.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?



తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## పుచ్చకాయను కోసేటప్పుడు నురుగు వస్తే జాగ్రత్త..



పుచ్చకాయను 35డిగ్రీల నుండి 45డిగ్రీల మధ్య ఉండే తీవ్రమైన ఎండలో గంటల తరబడి ఉంచినప్పుడు, దాని లోపల ఉష్ణోగ్రత పెరిగి సహజంగా ఉండే ఈస్ట్‌లు ఉత్తేజితమవుతాయి. దీనివల్ల పండులోని చక్కెరలు పులిసిపోయి వాయువులు విడుదలవుతాయి. పుచ్చకాయను కోసినప్పుడు లేదా పండుపై పగుళ్ల నుండి నురుగు బయటకు వస్తుందంటే అది లోపల పూర్తిగా కుళ్ళిపోయిందని అర్థం. ఇలాంటి పండును తింటే తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు కిడ్నీ ఫెయిల్యూర్ వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తవచ్చు. రసాయనాలు, బ్యాక్టీరియా ముప్పు పుచ్చకాయలు వేగంగా పెరగడానికి లోపల ఎర్రగా కనిపించడానికి కొందరు నైట్రేట్ ఎరువులు లేదా 'ఎరిత్రోసిన్ డై' వంటి నిషేధిత రసాయనాలను వాడుతుంటారు. పుచ్చకాయను కోసినప్పుడు లోపల ముదురు పసుపు రంగు చారలు లేదా పెద్ద రంధ్రాలు కనిపిస్తే అవి రసాయనాల ప్రభావం అని గుర్తించాలి. అలాగే, నేలపై పెరిగే ఈ పండ్ల తొక్కపై సాల్మోనెల్లా లేదా ఇ. కోలి వంటి బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. పండును కోసే ముందు దానిని శుభ్రంగా కడగకపోతే, ఆ బ్యాక్టీరియా కత్తి ద్వారా లోపలి గుజ్జుకు చేరి మన శరీరాన్ని అనారోగ్యానికి గురిచేస్తుంది.

మార్కెట్లో పుచ్చకాయను కొనేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరి:

ఎండలో ఉన్న పుచ్చకాయను తాకినప్పుడు అది వేడిగా ఉంటే కొనవద్దు. పండు ఎప్పుడూ బయటి వాతావరణం కంటే చల్లగా ఉండాలి.

పండును తట్టినప్పుడు మరీ గట్టిగా లేదా లోపల ఖాళీగా ఉన్నట్లు పటపటమని శబ్దం వస్తే అది లోపల కుళ్ళిపోవడానికి సిద్ధంగా ఉందని అర్థం.

పుచ్చకాయ తొక్కపై మెరుపు తగ్గి గోధుమ లేదా పసుపు రంగులోకి మారినా, కాండం దగ్గర జిగురుగా ఉన్నా అది పాడైపోయినట్లే.

కోయని పుచ్చకాయను గది ఉష్ణోగ్రతలో వారం రోజులు, కోసిన పండును ఫ్రిజ్‌లో 2-3 రోజులకు మించి ఉంచకూడదు. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దానిని ఎంచుకోవడంలో అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం. ఎల్లప్పుడూ తాజాగా కోసిన, శుభ్రమైన పండ్లనే తీసుకోవడం శ్రేయస్కరం.

గమనిక: ఈ సమాచారం ఆరోగ్య నిపుణుల హెచ్చరికలు వైద్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. పుచ్చకాయ తిన్న తర్వాత కడుపు నొప్పి, వాంతులు లేదా నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. పుచ్చకాయ తిన్న వెంటనే పాలు తాగడం లేదా ఎక్కువ నీరు తాగడం జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది.

## అతడిని వదులుకోకపోవడానికి 3 కారణాలవే





ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్లేఆఫ్ రేసు నుంచి జట్టు త్వరగానే నిష్క్రమించడంతో, కెప్టెన్ హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై నీలినీడలు ముసురుకున్నాయి. అతడిని జట్టు నుంచి తొలగిస్తారని లేదా వేరే జట్టుకు ట్రేడ్ చేస్తారని రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అయితే వాస్తవ పరిస్థితులను విశ్లేషిస్తే ముంబై మేనేజ్‌మెంట్ హార్దిక్‌ను వదులుకునే అవకాశం అస్సలు కనిపించడం లేదు. దానికి గల కారణాలను తెలుసుకుందాం.

సొంత బిడ్డపై ముంబై మేనేజ్‌మెంట్‌కు ఉన్న నమ్మకం

హార్దిక్ పాండ్యా ఒకప్పుడు ముంబై ఇండియన్స్ స్కౌటింగ్ నెట్‌వర్క్ ద్వారా వెలుగులోకి వచ్చిన ఆటగాడు. 2015లో బరోడా తరపున ఆడుతున్న హార్దిక్‌ను జాన్ రైట్ గుర్తించి ముంబై జట్టులోకి తీసుకువచ్చారు. అప్పటి నుంచి ముంబై సాధించిన నాలుగు టైటిల్ విజయాల్లో హార్దిక్ కీలక పాత్ర పోషించారు. కేవలం బ్యాటర్ గా ఉన్న అతడిని ఒక మ్యాచ్ విన్నర్ ఆల్ రౌండర్ గా తీర్చిదిద్దింది ముంబై మేనేజ్‌మెంటే. అతడి బలాలు, బలహీనతలు మేనేజ్‌మెంట్‌కు బాగా తెలుసు కాబట్టి, ఒక్క సీజన్ వైఫల్యంతో అతడిని వదులుకోవడానికి వారు సిద్ధంగా లేరు.

భారత జట్టు కోసం నిరూపితమైన మ్యాచ్ విన్నర్

ఐపీఎల్ 2026లో హార్దిక్ గణంకాలు అంత ఆశాజనకంగా లేవు. ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో కేవలం 146 పరుగులు మాత్రమే చేసి, బౌలింగ్‌లోనూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అయితే అంతర్జాతీయ స్థాయిలో హార్దిక్ క్రేజ్ వేరు. ముఖ్యంగా 2024, 2026 టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత జట్టులో హార్దిక్ పోషించిన పాత్ర అద్వితీయం. ఒత్తిడిలో ఎలా ఆడాలో తెలిసిన అతడి వంటి వరల్డ్ క్లాస్ ఆల్ రౌండర్ ను వదులుకోవడం అంటే ప్రత్యర్థి జట్టుకు పెద్ద అవకాశం ఇచ్చినట్లేనని ముంబై భావిస్తోంది.

ప్రస్తుతానికి ప్రత్యామ్నాయ కెప్టెన్ ఎవరు?

హార్దిక్‌ను తొలగిస్తే జట్టు బాధ్యతలు ఎవరికి ఇవ్వాలనేది ముంబై ముందున్న పెద్ద ప్రశ్న. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజాలు ఉన్నప్పటికీ, వారంతా కెరీర్ ఆఖరి దశలో ఉన్నారు. అలాగే తరచుగా గాయాల బారిన పడే అవకాశం కూడా ఉంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒక యువ నాయకుడిని వెతకాలి అంటే వచ్చే మెగా వేలం వరకు వేచి చూడాల్సిందే. అంతవరకు అనుభవం ఉన్న హార్దిక్ పాండ్యానే జట్టును నడిపించడం ముంబైకి సురక్షితమైన మార్గం.

కేవలం ఆట పరంగానే కాకుండా, బ్రాండ్ విలువ పరంగా కూడా హార్దిక్ ముంబైకి ఎంతో ముఖ్యం. గుజరాత్ టైటాన్స్ నుంచి భారీ మొత్తంతో తిరిగి తెచ్చుకున్న ఆటగాడిని వెంటనే వదిలేయడం మేనేజ్‌మెంట్ వైఫల్యంగా మారుతుంది. అందుకే ఐపీఎల్ 2027లో కూడా హార్దిక్ పాండ్యా ముంబై జెర్సీలోనే కనిపించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.



APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా సంపుటి : 02 సంచిక : 169 గురువారం 14- 05 - 2026 పేజిలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349


## మే 17న ఇబ్రహీంపట్నంలో ఏపిడబ్ల్యూజేఎఫ్, ఏపిబీజేఏ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు

ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీషా ఐఏఎస్





**ఏపీ,విజయవాడ,మే 12(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) ఆధ్వర్యంలో ఈ నెల 17న ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్న ఎన్టీఆర్ జిల్లా మహాసభల ఆహ్వాన పత్రికను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ షా ఐఏఎస్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా బుధవారం నాడు ఏపిడబ్ల్యూజేఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కలిమి శ్రీ, ప్రధాన కార్యదర్శి ఎం.బి. నాథన్, జిల్లా సెక్రటరీ రాఘవులు కలిసి కలెక్టర్ మరియు ఎంపీని కేశినేని చిన్ని లను మర్యాదపూర్వకంగా కలిసి మహాసభలకు ఆహ్వానించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తి అభివృద్ధి లక్ష్యంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు షేక్.సల్మాన్, కార్యదర్శి వి. సురేష్, సభ్యులు అవుటి బాబు, ఏపిబీజేఏ మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు వి. వెంకట్, కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. మహాసభలను విజయవంతం చేయడానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

## సూపరింటెండెంట్ వర్సెస్ శానిటేషన మేనేజర్

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** కర్నూలు మెడికల్ కాలేజీలో రాష్ట్ర పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రిలో కొంత కాలంగా జరుగుతున్న కోల్డ్‌వార్ బహిర్గతమైంది. సమీక్ష ప్రారంభమైన కాసేపటికే తమకు బిల్లులో మార్కుల కోత విధిస్తున్నారని పద్మావతి శానిటేషన ఏజెన్సీ మేనేజర్ రత్నరాజు మంత్రికి ఫిర్యాదు చేశారు. సాధారణంగా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణలో మార్కుల ప్రాతిపదికన కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లిస్తారు. 100కు 95 మార్కులు హాస్పిటల్ సూపరింటెండెంట్ వెస్తేనే పూర్తి స్థాయి బిల్లులు ఏజెన్సీకి దక్కుతాయి. ఆసుపత్రిలో 399 మంది పారిశుధ్య సిబ్బంది పద్మావతి ఏజెన్సీ, ఔట్ సోర్సింగ్ కింద పని చేస్తున్నారు. అయితే.. పారిశుధ్య నిర్వహణకు సూపరింటెండెంట్ 94 మార్కులు వేశారనీ దీనివల్ల తాము ఇబ్బందులు పడుతున్నామనీ శానిటేషన మేనేజర్ మంత్రికి ఫిర్యాదు చేశారు. దీనిపై హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు స్పందిస్తూ పారిశుధ్య నిర్వహణలో లోపాలు ఉన్నాయనీ అందుకే 100కి 94 మార్కులు వేశామని వివరణ ఇచ్చారు. ఎఫ్ఆర్ఎస్ సరిగ్గా లేదని, తాము రౌండ్స్‌కు వెళ్లిన ప్రతీసారి ఏజెన్సీ మేనేజర్లు, సూపర్‌వైజర్లు కనిపించడం లేదని హాస్పిటల్ సూపరింటెండెంట్ మంత్రికి వివరించారు. ఉదయం 11 గంటలకు వెళ్తే రోగుల బాతరూంల నుంచి దుర్వాసన వస్తోందని, పారిశుధ్య సిబ్బంది చెత్తను తీసుకెళ్లడానికి కవర్లు ఇవ్వడం లేదని మంత్రికి వివరించారు. దీనిపై ఏజెన్సీ మేనేజర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో తాము పారిశుధ్య పనులు కాకుండా ఇతర పనులు చేస్తున్నామనీ, ముఖ్యంగా అత్యవసర విభాగాల్లో షిఫ్టునకు 40 మంది స్ట్రెచర్లు తోయడం, ఇతర పనులు చేయిస్తున్నారన్నారు. ఇరువర్గాల ఫిర్యాదులను విన్న మంత్రి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఇతర పనులు చేయవద్దని, సూపరింటెండెంట్ ఆదేశించిన విధంగా షిఫ్టునకు 15 మంది స్ట్రెచర్ బాయ్‌గా సేవలందించాలన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ మెమో జారీ చేస్తే దానికి తిరిగి సమాధానం ఇవ్వాల్సిందేనని ఏజెన్సీ మేనేజర్‌ను ఆదేశించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ 248 మంది ఎంఎనవో, ఎఫ్ఎనవోలు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, గతంలో ఏజెన్సీకి 250 మంది సిబ్బంది ఉన్నా సర్వే సట?ట్రచర్ బాయ్‌గా ఉపయోగించుకునే వాళ్లమన్నారు. ప్రస్తుతం 399మంది ఉండటం వల్ల అత్యవసర రోగులకు 15 మందిని షిఫ్ట్‌కు వినియోగిస్తున్నామన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అవకతవకలు

ఆరోపణ చేసిన సీపీఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్



**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం,మే 13(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** మైలవరం మండలంలోని చిన్న హరిజనవాడలో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ ఆరోపించారు. పనికి రాని వారిని కూడా పనిచేసినట్లు మస్టర్లు నమోదు చేసి ప్రభుత్వ నిధులను దోచుకుంటున్నారని విమర్శించారు. జిల్లా అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## బంధువులను పంపించేందుకు వెళ్లి... తిరిగిరాని లోకాలకు గంగాభవాని



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం,మే 13(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కిలేసపురం వద్ద బుధవారం జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో గుంటుపల్లి గంగా భవాని (45) మృతి చెందారు. తన ఇంటికి వచ్చిన బంధువులను పంపించేందుకు వెళ్లిన సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వేగంగా వచ్చిన కారు ఆమెను, ఆమె పెద్ద కుమారుడు గుంటుపల్లి వెంకట జితేంద్రను బలంగా ఢీకొట్టింది.
ఈ ప్రమాదంలో గంగాభవాని అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన వెంకట జితేంద్రను విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** పూండి– నౌపడా రైల్వేస్టేషన్ల మధ్య బుధవారం రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్టు పలాస జీఆర్‌పీ ఎస్ఐ కోటేశ్వరరావు చె ప్పారు. మృతుడి వయస్సు 40 నుంచి 50 ఏళ్లు మధ్య ఉ ండొచ్చని తెలిపారు. మృతుడి కుడిచేతిపై తెలుగులో సాయిరాం అని పచ్చబొట్టు రాసి ఉందని, చామనచాయ రంగు కలిగి ఉన్నట్టు తెలిపారు. తెలుపురంగు ఫుల్‌హ్యాండ్ షర్టు తెల్లటి గీతలు కలిగిన లుంగీ, చేతి బెల్టు సొనాటా వాచీ ఉందని వెల్లడించారు. మరిన్ని వివరాలుకు 9247585743, 9492250069 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. విధి నిర్వాహణలో ఉన్న ఏఎస్ఐ గోవిందరావు కాళ్లపైకి కొత్తూరు గ్రామానికి చెందిన రావాడ సాయికు మార్ తన ద్విచక్రవాహనంతో ఎక్కించి గాయపరిచిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు సీఐ ప్రసాద్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. మంగళవారం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తుండగా పోలీసులు సాయికుమార్ మద్యం తాగాడని అను మానంతో పోలీసు స్టేషన్‌ను తరలించేందుకు ఫొటో తీస్తుండగా ద్విచక్రవాహనం తో ఏఎస్ఐ గోవిందరావును ఢీకొట్టి గాయపరిచాడు. ఏఎస్ఐ ఇచ్చిన ఫిర్యాదుమేర కు సాయికుమార్‌పై కేసు నమోదు చేసి బుధవారం అరెస్టు చేసినట్టు తెలిపారు. కొత్తూరు కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.






## ప్రభుత్వ బడుల్లోనే భవిష్యత్తుకు బాటలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** : ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు అవకా శం వుంటుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొ న్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమంపై బుధవారం పట్టణంలో ని ఏడో వార్డులో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. డీఈవో ప్రసాదబాబు, పీడీ శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ బడులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు. కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 9, 10, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఎస్ఆర్సీ ఫౌండేషన ఆధ్వర్యంలో వచ్చే మూడు నెలల్లోగా ఉచితంగా సైకిళ్లు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించాలి

ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ వ్యాపారవేత్తగా ఎదిగి కుటుంబానికి ఆర్థి స్థిరత్వం సాధించే దిశగా కష్టపడాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. పట్టణంలోని ప్ర జావేదిక వద్ద బుధవారం సెర్ప్ పీడీ శైలజ ఆధ్వర్యంలో గ్రా మైక్య సంఘాల యానిమేటర్లకు, సభ్యులకు ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు చేతుల మీదుగా స్మార్ట్‌ఫోన్లను అందజే శారు. అంతకుముందు సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహి ళలతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని మహిళా సంఘా సభ్యులు 209 మందికి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయ కులు, కార్యకర్తలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

కళ్యాణదుర్గం: కంబదూరు మండల పరిధిలోని గుద్దెళ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆవిష్కరించారు. ఆయన బుధవారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఎస్ఆర్సీ ట్రస్టు నిధులతో టీడీపీ నా య కులు ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించా రు. అలాగే గ్రామంలో యల్లమ్మదేవి ఆలయ నిర్మాణానికి రూ. లక్ష సొంత నిధులను ఎమ్మెల్యే యాదవ కులస్థులకు అంద జేశారు. అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## హాజరు కానున్న ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి, జోనల్ ఇన్‌చార్జి ప్రత్తిపాటి

తెలుగుదేశం జిల్లా సంబరాలకు సన్నాహాలు జరుగుతున్నాయి.నెల్లూరులో నిర్వహించే మహానాడుకు సమాయత్తమయ్యేలా జిల్లాలో నియోకవర్గ, జిల్లా మినీ మహానాడులు ఏర్పాటు చేయనున్నారు. నియోజక వర్గాల్లో ఇప్పటికే మహానాడు నిర్వహించేందుకు తేదీలు ఖరారు చేసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారు. అలాగే జిల్లా మినీ మహానాడు కూడా ఖరారైంది. ఈ ఏడాది తాడేపల్లిగూడెం వేదికగా జిల్లా మహానాడు నిర్వహించేందుకు నిర్ణయించారు. జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు సూచన మేరకు తాడేపల్లిగూడెంలో ఈ నెల 22న మినీ మహానాడు సంబరాలకు కసరత్తు చేస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వలవల బాబ్జి ఆతిథ్యం ఇస్తున్నారు. మినీ మహానాడుకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, జోనల్ ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి పుల్లారావులు హాజరవుతున్నారు. జిల్లా నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ, షరీఫ్‌లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఇన్‌ఛార్జ్‌లు తోట సీతా రామలక్ష్మి, పొత్తూరి రామ రాజులు హాజరు కానున్నారు. జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు మినీ మహా నాడులో పాల్గొంటారు. ఆ రోజు సాయంత్రం తాడేపల్లిగూడెం మాగంటి కల్యాణ మండపంలో మహానాడు కార్యక్రమం ఏర్పాటుకు నిర్ణయించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి ఏడాది తణుకులో నిర్వహిం చారు. ఈసారి తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆ సమావేశంలోనే జిల్లా ప్రగతిపై తీర్మానాలు చేయ నున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా కూటమిలో మంచి జోష్ ఏర్పడింది. జిల్లా నాయకులంతా ఒకే వేదికపై మరోసారి కలవనున్నారు. గతంలో జిల్లా సమావేశాన్ని తాడేపల్లిగూడెం మాగంటి కల్యాణ మండపంలోనే నిర్వహించగా ఆ కార్యక్రమం విజయవంతమైంది. అదే సెంటిమెంట్‌తో ఇప్పుడు కూడా అక్కడే ఏర్పాటు చేస్తున్నారు. వాస్తవానికి తెలుగుదేశం అధిష్ఠానం జిల్లాకు ప్రాధాన్యం ఇస్తోంది. మహనాడు కమిటీల్లోనూ జిల్లా నేతలకు భాగస్వామ్యం కల్పించారు. రాష్ట్ర, జాతీయ కమిటీ ల్లోనూ మంచి హోదాల్లోనే నియ మించారు. అదే జోష్ జిల్లా మినీ మహానాడులో కనిపించాలని నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు. జిల్లా నుంచి నెల్లూరులో నిర్వహించే రాష్ట్ర మహా నాడుకు పెద్ద ఎత్తున ముఖ్య నాయకులు తరలివెళ్లేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



## రూ.50వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక మార్పులతో కరువు సీమలో పారిశ్రామిక ప్రగతి సాధిస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం మండలంలోని గుట్టపాడు సమీపాన ఎంఎ?సఎంఈ పార్కులో ఏ ర్పాటుకానున్న శ్రీమాత్రే గ్రీన్ ఫ్రూట్స్ ప్రాసిసింగ్ యూనిట్‌కు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చొరవతో రాష్ట్రానికి భారీ స్థాయిలో పరిశ్రమలు వచ్చాయన్నారు. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. రానున్నరోజుల్లో రూ.50వేల కోట్ల పెట్టుబడులను ఓర్వకల్లుకు తీసుకురావడమే లక్ష్యమన్నారు. శ్రీమాత్రే గ్రీన్ ఫ్రూట్స్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ వేదవ్యాసరెడ్డి మాట్లాడుతూ 5.96ఎకరాల్లో రూ.10కోట్ల పెట్టుబడులతో ఆధునిక గ్రీన్ ఫ్రూట్స్ ప్రాసిసింగ్ యూనిట్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశ్రమతో ప్రత్యక్షంగా 30మందికి, పరోక్షంగా 2వేల మంది రైతులకు రాబోయే రోజుల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుబ్బారెడ్డి, విద్యా వెల్ఫేర్ అండ్ డెవల్‌పంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగమణి, ఈవోఆర్‌డీ శాంతయ్య, జిల్లా ఉపా?ధ్యక్షుడు గోవిందరెడ్డి, మండల కన్వీనర్ నాగిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు సీవెన్ సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, సీ.సుధాకరయ్య, ఏపీఐఐసీ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ వర్సెస్ శానిటేషన మేనేజర్



### జీజీహెచలో కోల్డ్‌వార్!
### మంత్రికి ఫిర్యాదు చేస్తున్న శానిటేషన మేనేజర్
### లోపాలను ఎత్తిచూపిన సూపరింటెండెంట్
### ఒకరిపై ఒకరు మంత్రికి ఫిర్యాదు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** కర్నూలు మెడికల్ కాలేజీలో రాష్ట్ర పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రిలో కొంత కాలంగా జరుగుతున్న కోల్డ్‌వార్ బహిర్గతమైంది. సమీక్ష ప్రారంభమైన కాసేపటికే తమకు బిల్లులో మార్కుల కోత విధిస్తున్నారని పద్మావతి శానిటేషన ఏజెన్సీ మేనేజర్ రత్నరాజు మంత్రికి ఫిర్యాదు చేశారు. సాధారణంగా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణలో మార్కుల ప్రాతిపదికన కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లిస్తారు. 100కు 95 మార్కులు హాస్పిటల్ సూపరింటెండెంట్ వెస్తేనే పూర్తి స్థాయి బిల్లులు ఏజెన్సీకి దక్కుతాయి. ఆసుపత్రిలో 399 మంది పారిశుధ్య సిబ్బంది పద్మావతి ఏజెన్సీ, ఔట్ సోర్సింగ్ కింద పని చేస్తున్నారు. అయితే.. పారిశుధ్య నిర్వహణకు సూపరింటెండెంట్ 94 మార్కులు వేశారనీ దీనివల్ల తాము ఇబ్బందులు పడుతున్నామనీ శానిటేషన మేనేజర్ మంత్రికి ఫిర్యాదు చేశారు. దీనిపై హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు స్పందిస్తూ పారిశుధ్య నిర్వహణలో లోపాలు ఉన్నాయనీ అందుకే 100కి 94 మార్కులు వేశామని వివరణ ఇచ్చారు. ఎఫ్ఆర్ఎస్ సరిగ్గా లేదని, తాము రౌండ్స్‌కు వెళ్లిన ప్రతీసారి ఏజెన్సీ మేనేజర్లు, సూపర్‌వైజర్లు కనిపించడం లేదని హాస్పిటల్ సూపరింటెండెంట్ మంత్రికి వివరించారు. ఉదయం 11 గంటలకు వెళ్తే రోగుల బాతరూంల నుంచి దుర్వాసన వస్తోందని, పారిశుధ్య సిబ్బంది చెత్తను తీసుకెళ్లడానికి కవర్లు ఇవ్వడం లేదని మంత్రికి వివరించారు. దీనిపై ఏజెన్సీ మేనేజర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో తాము పారిశుధ్య పనులు కాకుండా ఇతర పనులు చేస్తున్నామనీ, ముఖ్యంగా అత్యవసర విభాగాల్లో షిఫ్టునకు 40 మంది స్ట్రెచర్లు తోయడం, ఇతర పనులు చేయిస్తున్నారన్నారు. ఇరువర్గాల ఫిర్యాదులను విన్న మంత్రి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఇతర పనులు చేయవద్దని, సూపరింటెండెంట్ ఆదేశించిన విధంగా షిఫ్టునకు 15 మంది స్ట్రెచర్ బాయ్‌గా సేవలందించాలన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ మెమో జారీ చేస్తే దానికి తిరిగి సమాధానం ఇవ్వాల్సిందేనని ఏజెన్సీ మేనేజర్‌ను ఆదేశించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ 248 మంది ఎంఎనవో, ఎఫ్ఎనవోలు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, గతంలో ఏజెన్సీకి 250 మంది సిబ్బంది ఉన్నా సర్వే సట?ట్రచర్ బాయ్‌గా ఉపయోగించుకునే వాళ్లమన్నారు. ప్రస్తుతం 399మంది ఉండటం వల్ల అత్యవసర రోగులకు 15 మందిని షిఫ్ట్‌కు వినియోగిస్తున్నామన్నారు.

## సెప్టెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం




**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లే. దాదాపుగా ఈ ఏడాది సెప్టెంబరు లోనే ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలు స్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యా లయంలో మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక శాఖల ఉ న్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావా లని, ఓటర్ల జాబితాలను అప్‌డేట్ చేయాలని సూచించడం దీనికి బలం చేకూర్చు తోంది. అయితే ముందుగా పంచాయతీల ఎన్నికలా లేదా ఎంపీటీసీ, జడ్పీటీసీ లేదా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయా అన్నది తేలాల్సి ఉంది. జిల్లాల పునర్వి భజన జరిగినా ఇప్పటివరకు జిల్లా పరిషత్‌లు ఉమ్మడి జిల్లాల పరిధిలోనే ఉన్నా యి. ఇప్పటివరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 48 జడ్పీటీసీలు, 937 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ఈ పాలకవర్గం గడువు సెప్టెం బరు 23తో ముగుస్తుంది. అయితే జిల్లాల పునర్విభజన అనుసరించి జిల్లా పరిష త్‌లు జూలైలో పునర్విభజన జరిగితే ఏలూరు జిల్లాలో 27 జడ్పీటీసీలే ఉంటాయి. ఇక పంచాయతీల విషయాని కొస్తే జిల్లాలో 547 పంచాయతీలు ఉన్నాయి.

పంచాయతీల్లో ఓటర్లు 12,95,020

ఇప్పటికే గత ఏప్రిల్ 15న పంచాయతీల వారీగా రూపొందించిన ఓటర్ల జాబితాలను అయా పంచాయతీల్లో ప్రదర్శనకు వుంచారు. వాటి ప్రకారం జిల్లాలో 12లక్షల 95వేల 20 మంది ఓటర్లు ఉండగా ఇందులో 6,59,930 మంది మహి ళలు, 6,35,047 మంది పురుషులు, 43 మంది ఇతర ఓటర్లు ఉన్నారని జిల్లా పంచాయతీ శాఖ నివేదికలు చెబుతున్నాయి. ఇక జిల్లాలో పంచాయతీల వారీగా పరిశీలిస్తే 5,680 వార్డులు ఉన్నాయి. ఏలూరు డివిజన్‌లో 11 మండలాల్లో 2,568 వార్డులు, జంగారెడ్డిగూడెం డివిజన్‌లో 10 మండలాల్లో 1,748 వార్డులు, నూజి వీడు డివిజన్‌లో 1,364 వార్డులు ఆయా పంచాయతీల్లో ఉన్నాయి. ప్రస్తుతం ఓట ర్ల జాబితా ప్రక్రియ పూర్తిగా అప్‌డేట్ అయితే ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలు, వార్డుల విభజన వంటి ప్రక్రియలు జరిగే అవకాశాలు వున్నాయి. జనగణన తర్వాత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గ్రామాల్లో ఎన్నికల వేడి

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండటంతో గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలైంది. పంచాయతీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి కాకపోయినా ఎవరికి వారు తమ గ్రామాల్లో ఈ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల కోసం దృష్టి సారించారు. ఈ ఎన్నికలను అధికార కూటమి పక్షాలతో పాటు ప్రతిపక్ష పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటి నుంచే స్థానిక సంస్థలకు సంబంధించి అభ్యర్థులను ఎంపిక చేసుకుని ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి.

## ముగుస్తున్న పదవీ కాలం 36 నెలలుగా అందని గౌరవ వేతనం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** వాళ్లు పేరుకు మాత్రం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు. వారు హాజరు కాకపోతే కోరం లేదని సమావేశాన్ని వాయిదా వేస్తారు. వారి అధికారాలు కూడా అంతంత మాత్రమే. దీంతో ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోతున్నారు. అయినా ఎంపీటీసీలు ఎన్నికలలో పోటీచేసి గెలుస్తున్నారు. కానీ వారికి తగిన గౌరవం దక్కడం లేదు. దీనికి నిదర్శనం... నెలకు వారికి ఇచ్చే రూ.3వేల గౌరవ వేతనం కూడా మూడేళ్లుగా ఇవ్వకపోవడం. ఈ ధోరణి చాలా నిర్లక్ష్యమేగాక అవమానకరమని, ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు ఎంపీటీసీలు విమర్శిస్తున్నారు. మూడేళ్లుగా గౌవర వేతనం అందక పోవడంతో పలుమార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం కనిపించడం లేదని ఎంపీటీసీలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు కూడా ఎంపీటీసీలపట్ల సానుభూతి చూపుతున్నారే కాని వారి సమస్యను పరిష్కరించడం లేదు. దీంతో గోనెగండ్ల మండలంలోని పలువురు ఎంపీటీసీలు మండల సర్వసభ్య సమావేశాలకు కూడా హాజరు కావడం లేదంటే అతిశయోక్తి కాదు. గోనెగండ్ల మండలంలో 21 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వీరులో పెద్ద నేలటూరు-2లో టీడీపీకి చెందిన ఎంపీటీసీ ఉన్నారు. మిగిలిన 20 మంది ఎంపీటీసీలు వైసీపీకి చెందిన వారే. వైసీపీ ప్రభుత్వంలో కూడా వారికి సకాలంలో గౌరవవేతం అందలేదు. అప్పటి సీఎం జగన్ హయాంలోనే ఎంపీటీసీ గౌవరం వేతనంను విడుదల చేయకుండా నిలిపివేశారు.

మరో మూడు నెలలు మాత్రమే గడవు

ఎంపీటీసీల పదవీ కాలం మరో మూడు మాసాలలో(సెప్టెంబరు) ముగియనుంది. తమకు అంతలోపు మొత్తం గౌరవ వేతనం ప్రభుత్వం విడుదల చేస్తుందా లేదా అని ఎంపీటీసీలు ఎదురు చూస్తున్నారు. పదవిలో ఉన్నప్పుడు అధికారులు, నాయకులు తమను పట్టించుకున్న దాఖాలాలు లేవని, పదవీ కాలం అయ్యాక ఇక ఎవరు పట్టించుకుంటారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వంలోనైనా కదలిక వచ్చేనా

కూటమీ ప్రభుత్వం వచ్చిన తరువాతైనా తమకు గౌరవ వేతనం వస్తుందని చాలామంది ఎంపీటీసీలు ఎదురు చూశారు. ఈ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్నా ఇంత వరకు ఎంపీటీసీల గౌరవ వేతనం ఇవ్వలేదు. వైసీపీ హయంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికలను టీడీపీ బహిష్కరించింది. దీంతో చాల తక్కువ మంది టీడీపీ ఎంపీటీసీలు గెలిచారు. 90 శాతం మంది వైసీపీకి చెందిన ఎంపీటీసీలే. దీంతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం తమపై చిన్న చూపు చూస్తున్నదని వారు ఆవేదన చెందుతున్నారు.

గౌరవ వేతనం విడుదల చేయండి


మాకు గౌరవ వేతనం అందక 36 నెలలు అయింది. ప్రతిసారి అధికారుల దృష్టికి ఎంపీటీసీ సంఘం నాయకులు తీసుకువెళుతున్నారు. అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదు. మరో మూడు నెలలలో మా పదవీకాలం ముగియనుంది. ఆలోగా మాకు రావాల్సిన గౌరవ వేతనం ప్రభుత్వం విడుదల చేయాలి. - వెంకట్రామిరెడ్డి,ఎంపీపీ. అలువాల.

ప్రతి నెల బిల్లులు పెడుతున్నాం

ఎంపీటీసీల గౌరవ వేతనం పెండింగ్‌లో ఉన్నమాట వాస్తవమే. ప్రతి నెల మండలంలోని 21 మంది ఎంపీటీసీల గౌరవ వేతనం బిల్లులను తయారు చేసి పెడుతున్నాం. ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉంది.

## తెల్లబంగారం పత్తి క్వింటా రూ.8,667

### వేరుశనగ రూ.7,517, వరి ధాన్యం రూ.2,461
### మొక్కజొన్న రూ.2,410, జొన్నలు రూ.4,073
### 14 ఉత్పత్తులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం
### 2026-27 ఖరీఫ్ సీజనలో అమలు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** దేశంలో వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర (ఎంఎ?సపీ) పెంచుతూ బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగి కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన పంటలైన తెల్లబంగారం పత్తి, వరి, పప్పుధాన్యలు, నూనెగింజలు సహా 14రకాల పంటలకు మద్దతు ధరలను పెంచారు. 2026-27 ఖరీఫ్ సీజనకు ఈధరలు వర్తిస్తాయి. గతేడాది ఎంఎ?సపీతో పోలిస్తే. క్వింటాపై పత్తి, రూ.557, వేరుశనగ రూ.254, వరి ధాన్యం రూ.72, జొన్నలు రూ.324 పెరిగాయి. అన్నదాతలకు కేంద్రం 'మద్దతు'గా నిలిచిందని అధికార పక్షం నాయకులు పేర్కొంటున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ధరలు భారీగా పెరిగాయి. ఆ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలు పెంచలేకపోయారని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఖరీఫ్ సీజన ప్రారంభానికి ముందే కనీస మద్దతు ధర ప్రకటించడంతో లాభదాయకమైన పంటలు సాగు చేసుకోవడానికి రైతులకు వెసులుబాటు కలుగుతుంది.

రైతుల్లో హర్షం

ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. కర్నూలు జిల్లాలో పత్తి, ఉల్లి, మిపర అధికంగా సాగు చేస్తే.. నంద్యాల జిల్లాలో వరి, మొక్కజొన్నలు ప్రధానంగా సాగు చేస్తున్నారు. 2026-27 ఖర?ఫలో కర్నూలు జిల్లాలో 4,22.550 హెక్టార్లు, నంద్యాల జిల్లాలో 2,10,475 హెక్టార్లు కలిపి 6,33,025 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జూన 15 నుంచి ఖరీఫ్ సీజన ప్రారంభం కానుంది. ఇప్పటికే రైతులు దుక్కులు దున్ని పొలాలు సాగు సన్న ద్ధం చేస్తున్నారు. బోరుబావుల కింద పత్తి సాగు చేపట్టారు. ప్రతి ఏటాలాగానే ఈ ఏడాది కూడా ఖరీఫ్ సీజనకు ఉందే కనీస మద్దతు ధర పెంచడంపై రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

పెట్టుబడులకు అనుగుణంగా..

కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలపై అన్నదాతల్లో ఆశ.. నిరాశలు వ్యక్తమవుతున్నాయి. పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు, పెట్టుబడులకు అనుగుణంగా మద్దతు ధరలు పెంచలేదనే పలువురు రైతులు అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 3.45 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేస్తారని అంచనా. ఒక్క కర్నూలు జిల్లాలోనే 2.35 లక్షల హెక్టార్లలో సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ అధికారుల ప్రణాళిక. గతేడాది లాంగ్ స్టేబుల్ పత్తి క్వింటా మద్దతు ధర రూ.8,110, మీడియం స్టేబుల్ పత్తి రూ.7,710 ఉంటే, ఈ ఏడాది రూ.8,667, రూ.8,267 పెంచారు. క్వింటాపై రూ.557 పెరిగింది. 6.9-7.2 శాతం ఎంఎ?సపీ పెరగడంతో పత్తి రైతులకు కొంత ఊరట లభిస్తుంది. సాగు ఖర్చులు పెరగడంతో క్వింటా రూ.9వేలు చేసి ఉంటే అన్నదాతకు మరింత లాభసాటిగా ఉంటుందని అంటున్నారు. రెండేళ్లతో పోలిస్తే.. నంద్యాల జిల్లాలో కేసీ కెనాల్, తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీ కాలువ.. వంటి సాగునీటి వనరులు ఉన్నాయి. ప్రధానంగా ఖర?ఫలో 1.65లక్షల ఎకరాల్లో (65,787 హెక్టార్లు) వరి ధాన్యం సాగు చేస్తున్నారు. డీఏపీ, కాంప్లెక్స్ రసాయన ఎరువుల ధరలతో పాటు పురుగు మందులు ధరలు భారీగా పెరగడంతో రెండేళ్లతో పోలిస్తే సాగు ఖర్చులు 25-30 శాతానికి పైగా పెరిగాయి.

# చివరి దశకు చేరుకొన్న భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** గత టీడీపీ ప్రభుత్వంలో 2708 ఎకరాల భూసేకరణ అనంతరం అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న నారాచంద్రబాబునాయుడు 2019 ఫిబ్రవరి 14న భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పనులు చేపట్టకుండా కాలయాపన చేసింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా 2023 మే3న శంకుస్థాపన చేశారు. పనులు తూతూమంత్రంగా చేపడుతూ గత ప్రభుత్వంలో 26శాతం మాత్రమే చేయగలిగారు. కాగా 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక విమానాశ్రయం కీలక మలుపు తిరిగింది. ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 2026 జూలై నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. నిర్మాణ పనులను పరుగులు పెట్టించారు. ఇదే సమయంలో పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ఎప్పటికప్పుడు విమానాశ్రయ నిర్మాణాన్ని పరిశీలిస్తూ సమీక్షిస్తూ వచ్చారు. పనులు చివరి దశకు చేరుకొన్నాయి. జూలైలో ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నారు. ఇటీవల ట్రయల్ రన్ కూడా విజయవంతం అయింది.

ఏడాదిలో 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే విధంగా ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపట్టారు. తాగునీరు, విద్యుత్ పనులు పూర్తి అయ్యాయి. ఉత్తరాంధ్ర సాంస్కృతి ప్రతిబింబించేలా రూపురేఖలు ఉన్నాయి. జాతీయరహదారి-16ని ఎయిర్‌పోర్టు రహదారితో కలిపే విధంగా అమటాంరాయవలస సమీపంలో చేపట్టిన ట్రంపెట్ నిర్మాణం దాదాపు పూర్తికావొస్తోంది. అలాగే విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు రావాలంటే సుమారు 55 కిలోమీటర్లకు పైగా దూరం ఉండడంతో తక్కువ సమయంలో వచ్చేందుకు అప్రోచ్ రహదారులను సిద్ధం చేస్తున్నారు. ఎయిర్‌పోర్టు అధికారులు, సిబ్బంది నివాస గృహాలు సైతం కొలిక్కి వచ్చాయి. రామచంద్రపేట సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటుచేశారు. నందిగాం సమీప చంపావతి నది నుంచి ఎయిర్‌పోర్టుకు అవసరమైన తాగునీరు సరఫరా కానుంది.

ఎయిర్‌పోర్టుకు అనుసంధానంగా అభివృద్ధి పనులు

విశాఖ జిల్లా భీమిలి నుంచి భోగాపురం వరకు ఆరు రహదారుల బీచ్‌కారిడర్ నిర్మాణం జరగనుంది. ఎయిర్‌పోర్టు సమీపంలో విశాఖ జిల్లా భీమిలి మండలం అన్నవరం పరిధిలో ఒబెరాయ్ హోటల్‌తో పాటు మరికొన్ని స్టార్ హోటళ్ల నిర్మాణం జరుగనుంది. ఫైవ్ స్టార్ హోటల్స్ రానున్నాయి. ఏవియేషన్ యూనివర్సిటీ తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఎలక్ట్రికల్ బస్సులు నడిపేలా ఎయిర్‌పోర్టు నిర్వాహకులు ఆర్‌టీసీ అధికారులకు ప్రతిపాదనలు పంపించారు.

ప్రత్యేకతలు దేశంలో ఎక్కడా లేని విధంగా 3.8 కిలోమీటర్ల మేర రన్‌వే ఈ ఎయిర్‌పోర్టు ప్రత్యేకత. ఇప్పటికే అత్యాధునిక ఎయిర్‌పోర్టులుగా ముంబయి, ఢిల్లీ సమీపంలోని నొయిడా ఉన్నాయి. ఇప్పుడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సైతం వాటి సరసన చేరనుంది. మత్స్య ఆకారంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయం, కళలు ఉట్టిపడేలా విమానాశ్రయంలో ఇంటీరియర్ డిజైన్ చేశారు. ఎయిర్‌పోర్టుకు దగ్గరగా 500 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం రిజర్వులో పెట్టింది. అక్కడ పర్యాటక, ఇతరత్రా నిర్మాణాలు చేపట్టనున్నారు.



# ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ సంక్షేమ బోర్డుకు తిరుపతి కలెక్టరు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటయిన సంక్షేమ బోర్డుకు తిరుపతి జిల్లా కలెక్టరు వెంకటేశ్వర్‌ను సభ్యుడిగా నామినేట్ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి రాష్ట్ర స్థాయి సంక్షేమ బోర్డును 2025 ఫిబ్రవరి 14 ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ బోర్డులో చట్టబద్ధమైన అవసరాలను గుర్తించడానికి నాలుగవ కేటగిరీలో కొంతమంది సభ్యులను నామినేట్ చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. తాజాగా బుధవారం ఐదుగురిని బోర్డు సభ్యులుగా ప్రభుత్వం నామినేట్ చేయగా అందులో తిరుపతి జిల్లా కలెక్టరుకు చోటు దక్కింది. రాయలసీమ రీజియన్‌కు సంబంధించిన ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు ప్రతినిధిగా వ్యవహరించనున్నారు. తిరుపతి కలెక్టరుతోపాటు ఆంధ్రా రీజియన్‌కు విశాఖపట్నం కలెక్టరును నామినేట్ చేయగా మరో ముగ్గురిని సామాజిక సేవా కార్యక్రమాలకు సంబంధించిన ప్రజా సంఘాల నుంచి నామినేట్ చేస్తూ మహిళా శిశు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

# నాలుగు నెలలైనా కదలిక లైని వైనం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** జిల్లాలో మహిళా సంఘాలకు అన్ని విధాలా తోడ్పాటు నిచ్చేందుకు ప్రభుత్వం గ్రామ సంఘ సహాయకురాల (వీవోఏ) నియామకానికి శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఈ ఏడాది మొదట్లోనే విడుదల చేసింది. కానీ ఆ ప్రక్రియ ఇంకా కార్యరూపం దాల్చలేదు. దీంతో మహిళా సంఘాలు వాటి కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి. జిల్లాలో 567 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. 19,957 వరకూ మహిళా సంఘాలు ఉన్నాయి. వాటిల్లో 2,22,104 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వారికి గ్రామైక్య సంఘాల వీవోఏల ద్వారా బ్యాంక్ లింకేజీలు, ఉన్నతి, స్త్రీనిధి వంటి రుణాలు ఇప్పించడం, అవసరమైన బుక్కుల్లో తీర్మానాలు రాయడం వంటి 15 రకాల సేవలు అందిస్తున్నారు. అయితే గ్రామాల్లో మహిళా సంఘాలు ఎక్కువవడంతో వీవోఏలపై పనిభారం పెరిగింది. దీంతో ప్రభుత్వం ఆదేశిస్తున్న కొన్ని కార్యక్రమాలను సకాలంలో చేయలేకపోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర సర్కారు.. 30 మహిళా సంఘాలకు ఒక వీవోఏను నియమించాలని ఆదేశించింది. ఈ మేరకు ఏపీఎం పర్యవేక్షణలో మండల సమాఖ్యలో సీసీలు, గ్రామ సంఘ అధ్యక్షులు ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామైక్య సంఘాలను విభజించి... తీర్మానాలు రాసి జిల్లా సమాఖ్యకు పంపించారు. అయితే నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇంతవరకు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు రాలేదు. దీంతో గతంలో ఉన్న గ్రామ వీవోఏలు ఒత్తిడికి గురవుతున్నారు. గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాల పని అంతా వారే చేసుకోవాల్సి వస్తోంది. ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి వస్తోంది. ప్రస్తుతంజిల్లాలో గ్రామైక్య సంఘాలు 567 ఉండగా.. అదనంగా 58 వరకు ఏర్పడ్డాయి. అంటే 58 వీవోఏలను నియమించాల్సి ఉంది. కానీ నియా మకంలో జాప్యం జరుగుతుండడంతో అటు గ్రామైక్య సంఘాలు, ఇటు మహిళా సంఘాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల 561 మంది వీవోఏలకు కొత్తగా సెల్‌ఫోన్లు ఇచ్చారు. అందులో ఉన్న మహిళా సంఘాల యాప్‌లపై అవగాహన కల్పించారు. కానీ ఈ నూతన వీవోఏల నియా మకం మాత్రం చేపట్టలేదు. ఇదిలా ఉండగా.. పాత గ్రామైక్య సంఘాల్లోని వీవోఏలు మహిళా సంఘాలకు సహకరించడం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని జిల్లావాసులు కోరుతున్నారు.

రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు వచ్చాక..

రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు వచ్చిన తరువాత.. నూతన, పాత గ్రామ సంఘం తీర్మానం, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ఇనిస్టిట్యూషన్ బిల్డింగ్ (ఐబీ) ఏపీఎంకు సంబంధిత ఏపీఎం పంపిస్తారు. ఆయన వీటిని సెర్ప్‌లో ఉన్న ఐబీ విభాగానికి పంపించాలి. వారు టెక్నికల్ పర్సన్ ద్వారా ఈ నూతన గ్రామ సంఘాలను వెబ్‌లో చేర్పుల జాబితాలో పొందుపరుస్తారు. అక్కడ నూతన సంఘాలకు అనుమతులు లభిస్తుంది. నూతన గ్రామ సంఘాలకు ఒక వీవోఏ అవసరమని బడ్జెట్ ఇవ్వాల్సి ఉంది. అప్పుడు ఫైనాన్స్ అనుమతి ఇవ్వాలి. నిబంధనల ప్రకారం వీవోఏ తీర్మానంలో ఏపీఎం లాగిన్‌లో అప్రూవల్ ఇవ్వాలి. దీనిని సెర్ప్‌లో అనుమతిస్తే వీవోఏకు బడ్జెట్ రిలీజ్ చేయాలి. మరి ఈ ప్రక్రియ అంతా ఎప్పటికి పూర్తవుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై వెలుగు ఏపీఎం -బి.శివున్నాయుడును వివరణ కోరగా.. 'నూతన గ్రామైక్య సంఘాల ఏర్పాటు, వీవోఏల నియామక విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంది. ఇంకా వీవోఏల రిజిస్ట్రేషన్ పత్రాలు రాలేదు. త్వరలో ఈ ప్రక్రియ పూర్తవుతుంది.' అని తెలిపారు.

# ఐదు కిలోల గంజాయి స్వాధీనం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** ఒడిశా నుంచి జార్ఖండ్ రాష్ట్రానికి తరలిస్తున్న ఐదు కిలోల గంజాయిని బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆ వివరాలిలా ఉన్నాయి.. జార్ఖండ్ రాష్ట్రం వెస్ట్ సింగ్‌భూమ్ జిల్లాకు చెందిన రాజ్ఞా అభిషేక్ రాజ్‌సింకు ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి జార్ఖండ్ రాష్ట్రానికి వెళ్లేందుకు గాను ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్‌ఫాంకు వచ్చాడు. ఆర్థిక పరిస్థితి బాగులేక పోవడంతో తన బంధువు అయిన అనురాగ్ ఫట్ గంజాయి వ్యాపారికి తనకు పని కల్పించాలని కోరినట్లు తెలిపాడు. అతనిని కలిసి ఒడిశా రాష్ట్రం కాంధామాల్ ప్రాంతం నుంచి గంజాయి తీసుకువచ్చినపుడు తనకు సాయంగా ఉంటే ఒక పర్యాయానికి రూ.10 వేలు ఇస్తానని చెప్పాడన్నారు. రాజ్ఞా అభిషేక్ కాంధామాల్ వెళ్లి కరణ నాయక్ నుంచి సుమారు ఐదు కిలోల గంజాయి తీసుకురమ్మన్నాడని చెప్పారు. అతడు చెప్పిన విధంగా బుధవారం సాయంత్రం గంజాయి పట్టుకుని భువనేశ్వర్ మీదుగా జార్ఖండ్ తీసుకువెళ్లేందుకు రైలు నిలయానికి వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి సోంపేట కోర్డులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఎస్పీ మహేశ్వర్ రెడ్డి అభినందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ముకుందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాల అభివృద్ధికి చర్యలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** జిల్లాలో రికార్డు స్థాయిలో చేపడుతున్న ఆర్వోబీల నిర్మాణాన్ని వేగవంతంచేసి, రాబోయే రెండేళ్లలోగా పూర్తిచేస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. బు?ధవారం ఆయన ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి జిల్లా ఉన్నతాధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో కొన సాగుతున్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో త్వరలో శ్రీకాకుళం కొత్త రూపు సంతరించుకోనుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.



- జిల్లా ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీర్చి, సాఫీ ప్రయాణాన్ని చేరువ చేసేందుకు ఆర్వోబీల నిర్మాణం అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న భూసమస్యల పరిష్కారానికి వెంటనే ఒక పూర్తిస్థాయి నోడల్ అధికారిని నియమించాలని అధికారులను ఆదేశించారు.
-చారిత్రక అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాల సమగ్ర అభివృద్ధిపై మంత్రి ఈ సమీక్షలో ప్రత్యేకంగా చర్చించారు. మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు, పరిశ్రమల ప్రోత్సాహానికి ఎంఎస్ఈ పార్కుల పనులను వేగవంతం చేయాలన్నారు. ఎయిర్‌ఫోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులతో జిల్లా గ్రంథాలయం ఆధునీకరణతో పాటు, కొత్తగా 4 పబ్లిక్ పార్కుల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు.



- జిల్లాలో వైద్య సేవలను మరింత మెరుగుపరచడంలో భాగంగా రిమ్స్, జీజీహెచ్ అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా పాత్రునివలస వద్ద స్టేడియం నిర్మాణ పనులు, నగరంలోని కేఆర్ స్టేడియం ఆధునీకరణ పనుల పురోగతిపై ఆరా తీశారు.
- జిల్లాలో ఉన్న అపార వనరులను, సామర్థ్యాన్ని ప్రదర్శించి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని మంత్రి సూచించారు. మౌలిక సదుపాయాల వృద్ధి, ఆర్థిక పురోగతి ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించాలన్నారు. ఈ దిశగా అధికారులంతా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.
- ఈ నెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లపై మంత్రి రామ్మోహన్‌నాయుడు అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మంత్రి ప్రైవేటు సెక్రటరీ శ్రీకేష్ లాత్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** మండలంలోని డీ కొండాపురం గ్రామంలో తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మహిళలు వాపోతున్నారు. ప్రతి రోజూ కొళాయి లకు ఐదు లేదా పది నిమిషాలు తాగునీరు వదిలితే ఒక్కొక్క ఇంటికి ఒక బిందె కంటె ఎక్కువ నీరు దొరకడం లేదంటున్నారు. అదే విధంగా శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నీరు గత కొద్దిరోజుల నుంచి రాకపోవడంతో గ్రామంలో తాగునీటి కోసం కష్టాలు ఏర్పడిన ట్లు తెలిపారు.గ్రామంలో తాగునీటికి సంబంధించిన గ్రామ పంచా యతీ మోటార్లు ఉన్నప్పటికీ వేసవికాలం కావడంతో భూగర్భజలా లు తగ్గిపోవడంతో తాగునీరు తక్కువగా వస్తున్నట్లు వారు పేర్కొ న్నారు. ప్రతినిత్యం తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి తాగునీరు అందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు: వజ్రకరూరుర మండలపరిధిలోని కొనకొండ్ల గ్రామంలో తాగునీటి కోసం మహిళలు ఆందోళన చేపట్టారు. ఉరవకొండ- గుంతక ల్లు ప్రధాన రహదారిపై బుధవారం వారు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన తెలిపారు. పది రోజులుగా నీళ్లు రాకపోతే తాము ఏమి తాగాలని వాపోయారు. రహదారిపై బైఠాయించ డంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయి, ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగస్వామి అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. రెండ్రోజుల్లోగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# సినిమా



## కుండబద్దలు కొట్టిన తనికెళ్ల భరణి..

టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా.. రచయితగా కూడా మంచి మార్కులు తెచ్చుకున్నారు తనికెళ్ల భరణి. తన సినీ ప్రయాణంలో ఎదురైనా ఆసక్తికర మలుపులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారాయన. ఆయన మాటలు వింటుంటే సినిమా రంగం ఎంత చిత్రవిచిత్రంగా ఉంటుందో మనకు అర్థమవుతుంది. ముఖ్యంగా 'చిత్రం' సినిమా విషయంలో ఆయన తీసుకున్న ఒక సాహసోపేతమైన నిర్ణయం గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఆ సినిమా కోసం ఆయన కేవలం ఒక్క రూపాయి మాత్రమే రెమ్యునరేషన్‌గా తీసుకున్నారట!దర్శకుడు తేజ తన మొదటి సినిమా 'చిత్రం' తీస్తున్నప్పుడు, భరణి దగ్గరకు వచ్చి కథ వినిపించారట. అప్పటికే తేజ అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేస్తున్న కాలం నుంచే వీరిద్దరికీ మంచి పరిచయం ఉంది. కథ విన్న భరణికి అది బాగా నచ్చడంతో, "ఒకవేళ ఈ సినిమా హిట్ అయితేనే నాకు ఒక్క రూపాయి ఇవ్వు, లేదంటే వద్దు" అని తేజతో అన్నారట. ఆ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో మనందరికీ తెలిసిందే. సినిమా సూపర్ హిట్ అయ్యాక తేజ ఆయనకు లక్ష రూపాయలు ఇచ్చి తన కృతజ్ఞత చాటుకున్నారట. అప్పటి నుంచి తేజ తీసే ప్రతి సినిమా కథను భరణికి వినిపించడం ఒక సెంటిమెంట్‌గా మారిపోయింది.భరణి రచయితగా కూడా ఎంతో పేరు తెచ్చుకున్నారు. కానీ 'కోనసీమ కుర్రాడు' అనే సినిమాకు మాటలు రాస్తున్నప్పుడు ఆయన జీవితంలో ఒక వింతైన శత్రుత్వం మొదలైందట. అప్పటికే సగం స్క్రిప్ట్ రాసి హాస్పిటల్ పాలైన సీనియర్ రచయిత సత్యమూర్తి అనుమతి లేకుండా తను రాయలేనని భరణి మొండికేశారట. చివరికి సత్యమూర్తిని కలిశాక, ఆయన తనను ఆశీర్వదించడంతో ఆ పని పూర్తి చేశారట. అయినప్పటికీ, ఒక ఏడాది పాటు సత్యమూర్తి తనను ఏమంటారో అని భరణి భయపడుతూనే ఉండేవారట. చివరకు 'మురారి' సినిమా షూటింగ్ సమయంలో వీరిద్దరూ మళ్లీ కలిసినప్పుడు, సత్యమూర్తి ఆయనను ఎంతో ఆప్యాయంగా పలకరించడంతో ఆ భయం తొలగిపోయిందట. డబ్బు కంటే గౌరవానికి, స్నేహానికి ఎక్కువ విలువ ఇచ్చే వ్యక్తుల్లో భరణి ఒకరు. ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి ఉచితంగా పనిచేసి పెట్టడానికి కూడా ఆయన వెనకాడరు. అందుకే ఇన్నేళ్ల తర్వాత కూడా ఆయనను అందరూ ఒక గురువుగా, మార్గదర్శిగా చూస్తుంటారు.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?

తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు



మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## పుచ్చకాయను కోసేటప్పుడు నురుగు వస్తే జాగ్రత్త..



పుచ్చకాయను 35ళీజ నుండి 45ళీజ మధ్య ఉండే తీవ్రమైన ఎండలో గంటల తరబడి ఉంచినప్పుడు, దాని లోపల ఉష్ణోగ్రత పెరిగి సహజంగా ఉండే ఈస్ట్‌లు ఉత్తేజితమవుతాయి. దీనివల్ల పండులోని చక్కెరలు పులిసిపోయి వాయువులు విడుదలవుతాయి. పుచ్చకాయను కోసినప్పుడు లేదా పండుపై పగుళ్ల నుండి నురుగు బయటకు వస్తుందంటే అది లోపల పూర్తిగా కుళ్ళిపోయిందని అర్థం. ఇలాంటి పండును తింటే తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు కిడ్నీ ఫెయిల్యూర్ వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తవచ్చు. రసాయనాలు, బ్యాక్టీరియా ముప్పు పుచ్చకాయలు వేగంగా పెరగడానికి లోపల ఎర్రగా కనిపించడానికి కొందరు నైట్రేట్ ఎరువులు లేదా 'ఎరిత్రోసిన్ డై' వంటి నిషేధిత రసాయనాలను వాడుతుంటారు. పుచ్చకాయను కోసినప్పుడు లోపల ముదురు పసుపు రంగు చారలు లేదా పెద్ద రంధ్రాలు కనిపిస్తే అవి రసాయనాల ప్రభావం అని గుర్తించాలి. అలాగే, నేలపై పెరిగే ఈ పండ్ల తొక్కపై సాల్మొనెల్లా లేదా ఇ. కోలి వంటి బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. పండును కోసే ముందు దానిని శుభ్రంగా కడగకపోతే, ఆ బ్యాక్టీరియా కత్తి ద్వారా లోపలి గుజ్జుకు చేరి మన శరీరాన్ని అనారోగ్యానికి గురిచేస్తుంది.

మార్కెట్లో పుచ్చకాయను కొనేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరి:

ఎండలో ఉన్న పుచ్చకాయను తాకినప్పుడు అది వేడిగా ఉంటే కొనవద్దు. పండు ఎప్పుడూ బయటి వాతావరణం కంటే చల్లగా ఉండాలి.

పండును తట్టినప్పుడు మరీ గట్టిగా లేదా లోపల ఖాళీగా ఉన్నట్లు పటపటమని శబ్దం వస్తే అది లోపల కుళ్ళిపోవడానికి సిద్ధంగా ఉందని అర్థం.

పుచ్చకాయ తొక్కపై మెరుపు తగ్గి గోధుమ లేదా పసుపు రంగులోకి మారినా, కాండం దగ్గర జిగురుగా ఉన్నా అది పాడైపోయినట్లే.

కోయని పుచ్చకాయను గది ఉష్ణోగ్రతలో వారం రోజులు, కోసిన పండును ఫ్రిజ్‌లో 2-3 రోజులకు మించి ఉంచకూడదు. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దానిని ఎంచుకోవడంలో అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం. ఎల్లప్పుడూ తాజాగా కోసిన, శుభ్రమైన పండ్లనే తీసుకోవడం శ్రేయస్కరం.

గమనిక: ఈ సమాచారం ఆరోగ్య నిపుణుల హెచ్చరికలు వైద్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. పుచ్చకాయ తిన్న తర్వాత కడుపు నొప్పి, వాంతులు లేదా నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. పుచ్చకాయ తిన్న వెంటనే పాలు తాగడం లేదా ఎక్కువ నీరు తాగడం జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది.

## అతడిని వదులుకోకపోవడానికి 3 కారణాలవే



ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్లేఆఫ్ రేసు నుంచి జట్టు త్వరగానే నిష్క్రమించడంతో, కెప్టెన్ హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై నీలినీడలు ముసురుకున్నాయి. అతడిని జట్టు నుంచి తొలగిస్తారని లేదా వేరే జట్టుకు ట్రేడ్ చేస్తారని రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అయితే వాస్తవ పరిస్థితులను విశ్లేషిస్తే ముంబై మేనేజ్‌మెంట్ హార్దిక్‌ను వదులుకునే అవకాశం అస్సలు కనిపించడం లేదు. దానికి గల కారణాలను తెలుసుకుందాం.సొంత బిడ్డపై ముంబై మేనేజ్‌మెంట్‌కు ఉన్న నమ్మకం

హార్దిక్ పాండ్యా ఒకప్పుడు ముంబై ఇండియన్స్ స్కౌటింగ్ నెట్‌వర్క్ ద్వారా వెలుగులోకి వచ్చిన ఆటగాడు. 2015లో బరోడా తరపున ఆడుతున్న హార్దిక్‌ను జాన్ రైట్ గుర్తించి ముంబై జట్టులోకి తీసుకువచ్చారు. అప్పటి నుంచి ముంబై సాధించిన నాలుగు టైటిల్ విజయాల్లో హార్దిక్ కీలక పాత్ర పోషించారు. కేవలం బ్యాటర్ గా ఉన్న అతడిని ఒక మ్యాచ్ విన్నర్ ఆల్ రౌండర్ గా తీర్చిదిద్దింది ముంబై మేనేజ్‌మెంటే. అతడి బలాలు, బలహీనతలు మేనేజ్‌మెంట్‌కు బాగా తెలుసు కాబట్టి, ఒక్క సీజన్ వైఫల్యంతో అతడిని వదులుకోవడానికి వారు సిద్ధంగా లేరు.

భారత జట్టు కోసం నిరూపితమైన మ్యాచ్ విన్నర్

ఐపీఎల్ 2026లో హార్దిక్ గణంకాలు అంత ఆశాజనకంగా లేవు. ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో కేవలం 146 పరుగులు మాత్రమే చేసి, బౌలింగ్‌లోనూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అయితే అంతర్జాతీయ స్థాయిలో హార్దిక్ క్రేజ్ వేరు. ముఖ్యంగా 2024, 2026 టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత జట్టులో హార్దిక్ పోషించిన పాత్ర అద్వితీయం. ఒత్తిడిలో ఎలా ఆడాలో తెలిసిన అతడి వంటి వరల్డ్ క్లాస్ ఆల్ రౌండర్ ను వదులుకోవడం అంటే ప్రత్యర్థి జట్టుకు పెద్ద అవకాశం ఇచ్చినట్లేనని ముంబై భావిస్తోంది.



ప్రస్తుతానికి ప్రత్యామ్నాయ కెప్టెన్ ఎవరు?

హార్దిక్‌ను తొలగిస్తే జట్టు బాధ్యతలు ఎవరికి ఇవ్వాలనేది ముంబై ముందున్న పెద్ద ప్రశ్న. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజాలు ఉన్నప్పటికీ, వారంతా కెరీర్ ఆఖరి దశలో ఉన్నారు. అలాగే తరచుగా గాయాల బారిన పడే అవకాశం కూడా ఉంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒక యువ నాయకుడిని వెతకాలి అంటే వచ్చే మెగా వేలం వరకు వేచి చూడాల్సిందే. అంతవరకు అనుభవం ఉన్న హార్దిక్ పాండ్యానే జట్టును నడిపించడం ముంబైకి సురక్షితమైన మార్గం.

కేవలం ఆట పరంగానే కాకుండా, బ్రాండ్ విలువ పరంగా కూడా హార్దిక్ ముంబైకి ఎంతో ముఖ్యం. గుజరాత్ టైటాన్స్ నుంచి భారీ మొత్తంతో తిరిగి తెచ్చుకున్న ఆటగాడిని వెంటనే వదిలేయడం మేనేజ్‌మెంట్ వైఫల్యంగా మారుతుంది. అందుకే ఐపీఎల్ 2027లో కూడా హార్దిక్ పాండ్యా ముంబై జెర్సీలోనే కనిపించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.